తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-22- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 26 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# ప్రపంచాన్ని యోగా ఏకం చేసింది: ప్రధాని మోదీ

- విశాఖలో యోగాంధ్ర అభియాన్
- ఐక్యరాజ్య సమితిలో మద్దతు పొందిన యోగా దినోత్సవం
- వైద్యానికి యోగా దోహదం
- ఈ ఆయుష్ వీసా ప్రారంభం
- విశాఖలో గిన్నిస్ రికార్డు స్థాయి పాల్గొనడం
- విద్యార్థుల 108 సూర్య నమస్కారాలు
- నావికాదళంతో యోగా ఆసనాలు
- సెప్టెంబర్‌లో యోగా లీగ్ ప్రారంభం
- హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ దిశగా ప్రణాళిక
- ప్రధాని మోదీకి రాష్ట్ర నాయకుల ప్రశంసలు



విశాఖపట్నం, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రపంచాన్ని యోగా ఏకం చేసింది. నేను అనే భావన నుంచి మనం అనే భావనను యోగా పెంపొందిస్తుంది'అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విశాఖలోని ఆర్‌కే బీచ్ వద్ద అంతర్జాతీయ యోగా డే వేడుకల సందర్భంగా నిర్వహించిన 'యోగాంధ్ర అభియాన్' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు.

ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి 45 నిమిషాలపాటు యోగాసనాలు వేసి.. వారితో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'భారతీయుల జీవన విధానంలో యోగా అంతర్భాగం.

దివ్యాంగులు బ్రెయిలీ లిపి ద్వారా యోగ సూత్రాలు చదవడం, శాస్త్రవేత్తలు అంతరిక్షంలో యోగా చేయడం, యోగా ఒలింపియాడ్‌లో గ్రామీణ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయి' అని పేర్కొన్నారు.

ఐక్యరాజ్య సమితిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించాలని తాను చేసిన ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు ఇస్తాయని ప్రధాని గుర్తు చేశారు.

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్‌పై బండి సంజయ్ బాంబు

- హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్
- జడ్జీల ఫోన్లకూ ట్యాపింగ్ ఆరోపణ
- సీబీఐకి కేసు అప్పజెప్పాలన్న డిమాండ్
- ప్రభాకర్ రావుపై తీవ్ర విమర్శలు
- సీఎంవోని అడ్డాగా మార్చిన ఆరోపణ
- కేసీఆర్–కేటీఆర్‌లపై నోటీసులకెందుకు ఆలస్యం?
- కేటీఆర్ అమెరికా పర్యటనపై అనుమానాలు
- కాంగ్రెస్ ప్రభాకర్ రావును కాపాడుతోంది

2లో..





## ఆరోగ్యకరమైన జీవితానికి యోగా అసలైన సాధనం

### జీవన శైలిలో మార్పులతో సంతోషం రెట్టింపు
### అంతర్జాతీయ యోగా దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు అనారోగ్యం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవాలని గౌరవ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ఆరోగ్యం కుటుంబ సంక్షేమ మరియు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ యోగాకు నిత్యజీవితంలో ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గమనించాలని, ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుతమైన సాధన యోగా అని అన్నారు.

మిగతా 2లో..

## విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి

- భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలి
- ప్రభుత్వం, విద్యుత్ సిబ్బంది ఒక ఆదర్శ కుటుంబం
- విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు శాతం డీఏ పెంపు
- 71,417 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం
- పెంచిన డిఏ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి
- డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా నిలవాలని, ఇ% శీ%దుకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు డి ఎ ప్రకటించి ప్రసంగించారు. ఉద్యోగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ఇందులో భాగంగా విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు 1.944 శాతానికి ఐA నీ పెంచి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనసుతో తీసుకున్న నిర్ణయం ఫలితంగా రాష్ట్రంలోని 71,417 ఇది ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.

మిగతా 2లో..

## ఓఆర్ఆర్ దిగ్బంధానికి రెండు లక్షల మంది రైతులతో సిద్ధం

- పటాన్‌చెరు రైతులకు భరోసా జమకానిపై ఆగ్రహం
- కోతల రేవంత్‌రెడ్డి అంటూ సీఎం పై తీవ్ర విమర్శ
- కేసీఆర్ కాలంలో అండగా నిలిచిన రైతు సంక్షేమం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు అనుసంధానంగా నిధుల విడుదల
- కేసులు, అరెస్టులతో బాధింపజేసినా ఉద్యమం ఆగదు
- కోర్టుల మందలింపులకు కూడా ప్రభుత్వం స్పందించకపోవడం
- హుజూరాబాద్ ఎమ్మెల్యే అరెస్టుపై ఆవేదన


2లో..



## సింగరేణి నుంచి పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టు

### మేడిపల్లిలో 500 మెగావాట్ల పీఎస్‌పీ కేంద్రం

- రూ.3,000 కోట్ల వ్యయంతో పీఎస్‌పీ నిర్మాణం
- ప్రాజెక్టు డీపీఆర్ సిద్ధానికి వ్యాప్కోస్‌కు బాధ్యత
- జల విద్యుత్ తరహాలో పీఎస్‌పీ పని తీరు
- గనిలో నీటి నిల్వను వినియోగించే వినూత్న తరహా
- సౌరవిద్యుత్ ఉపయోగించి నీటిని పైకి పంపింగ్
- రాత్రిపూట విద్యుదుత్పత్తికి టర్బైన్ వాడక
- రాష్ట్రానికి తక్కువ ధరకే విద్యుత్ సరఫరా లక్ష్యం
- డిస్కంలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రాజెక్ట్ ఉద్దేశ్యం




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

వ్యాపార విస్తరణలో భాగంగా ఇప్పటికే థర్మల్, సౌరవిద్యుత్ ప్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ తాజాగా పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ (పీఎస్‌పీ)ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు రామగుండం వద్ద మూతబడిన మేడిపల్లి ఉపరితల గని (ఓపెన్‌కాస్ట్‌ఓసీ)లో సుమారు రూ.3,000 కోట్లతో 500 మెగావాట్ల సామర్థ్యంతో పీఎస్‌పీని నిర్మించనుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందించే బాధ్యతను ప్రభుత్వ రంగ సంస్థ వ్యాప్కోస్‌కు అప్పగించింది.

మిగతా 2లో..

## దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

- రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులు
- మూడు విడతల్లో 10వేల రెవెన్యూ సదస్సులు, 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

దశాబ్దకాలం పాటు బి.ఆర్.ఎస్ పాలనలో విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. స్వరాష్ట్రంలో ఏళ్ల తరబడి తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఆశయంతో తీసుకువచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని రెవెన్యూ వ్యవస్థలో భూ భారతికి ముందు భూ భారతి తర్వాత స్పష్టమైన మార్పు కనిపిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో మంత్రి శనివారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం ఎంతో గొప్పగా 2020లో తీసుకువచ్చిన ఆర్వోఆర్ చట్టాన్ని తిరగరాసి పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తూ రైతులు కష్టాలు తీర్చడమే ధ్యేయంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. పదేళ్లలో రైతులు పడ్డ కష్టాలు బాధలు వారు ఏవిధమైన సమస్యలను ఎదుర్కొన్నారో చెప్పడానికి ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

మిగతా 7లో..

ఆదివారం-22- జూన్ 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రపంచాన్ని యోగా ఏకం చేసింది: ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

చాలా తక్కువ సందర్భాల్లో మాత్రమే ఈ స్థాయిలో ప్రపంచ దేశాలు మద్దతు ఇచ్చాయని అభిప్రాయపడ్డారు.

ప్రపంచంలో ఎక్కడైనా.. సిడ్నీ ఒపెరా హౌస్ మెట్లపై, ఎవరెస్ట్ శిఖరంపై, గగనతలంపై ఎక్కడైనా 'యోగా అందరికీ'అనే నినాదమే వినిపిస్తుందన్నారు. యోగాను వైద్య కళాశాలల్లో ప్రవేశపెట్టడంతో పాటు కామన్ యోగా ప్రొటోకాల్‌ను తయారు చేస్తున్నామన్నారు. వంటల్లో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించాలని సూచించారు. ప్రపంచాన్ని స్థూలకాయం అనే సమస్య వేధిస్తోందని, యోగా చేయడంతో పాటు వంట నూనెల వాడకాన్ని తగ్గించడం ద్వారా స్థూలకాయ సమస్యను పరిష్కరించుకోవచ్చని స్పష్టం చేశారు.

**చికిత్సలకు యోగా దోహదం**

గుండె, నరాలకు సంబంధించిన వ్యాధుల చికిత్సతో పాటు మహిళల ఆరోగ్యాన్ని కాపాడటంలో యోగా ఎంతో దోహదపడుతుందని ఢిల్లీలోని ఎయిమ్స్ పరిశోధనలో తేలిందని ప్రధాని మోదీ చెప్పారు. భారతదేశంలోని ఆయుర్వేద వైద్యాన్ని, యోగా, యునాని వంటి ప్రాచీన వైద్య పద్ధతులను పొందేందుకు ప్రపంచ ప్రజల కోసం ప్రత్యేకంగా ఈ-ఆయుష్ వీసా కల్పిస్తామన్నారు. విశాఖ నగరం ప్రకృతికి, ప్రగతికి నిలయమైన నగరమని కొనియాడారు. ఈ సందర్భంగా యోగా స్మారక పోస్టల్ స్టాంపును ప్రధాని విడుదల చేశారు.



విశాఖ బీచ్ రోడ్‌లో యోగా ఆసనాలు వేస్తున్న ప్రజలు

**సెప్టెంబర్‌లో యోగా లీగ్**

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సెప్టెంబర్‌లో యోగా లీగ్ ప్రారంభిస్తున్నామని చెప్పారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌తో పాటు కామన్‌వెల్త్ క్రీడల్లోనూ యోగాను చేర్చేందుకు కృషి చేయాలని ప్రధాని మోదీని కోరారు. రాష్ట్రంలో మొత్తం 1.44 లక్షల మందికి యోగాలో శిక్షణ ఇచ్చామని చెప్పారు.

ఆంధ్రా యూనివర్సిటీ మైదానంలో గిరిజన విద్యార్థులు సూర్య నమస్కారాలతో గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పారన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా 'విజన్ స్వర్ణ ఆంధ్ర-2047'ప్రణాళికను అనుసరించి హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జయదేవ్ మాట్లాడుతూ యోగాంధ్ర అభియాన్‌లో ఏకంగా 10 లక్షల మంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. యోగా విశిష్టతను రుగ్వేదంలో మహానుభావులు తెలియజేస్తే... ప్రపంచవ్యాప్తం చేసిన దార్శనికులు ప్రధాని మోదీ అని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కొనియాడారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

గిన్నిస్‌బుక్ రికార్డు ధ్రువీకరణ పత్రాన్ని చూపిస్తున్న ప్రధాని మోదీ,గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు తదితరులు

**రెండు గిన్నిస్ రికార్డ్స్**


విశాఖలోని ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి వరకూ 26 కిలోమీటర్ల మేర జరిగిన ఈ కార్యక్రమంలో 3.03 లక్షల మంది పాల్గొనడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు లభించిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గతంలో సూరత్ వేదికగా 2023లో జరిగిన కార్యక్రమంలో 1.47 లక్షల మంది పాల్గొన్న కార్యక్రమం పేరిట ఇప్పటివరకు గిన్నిస్ రికార్డు ఉందని తెలిపాయి.

మరోవైపు ఆంధ్రా యూనివర్సిటీలో ఈ నెల 20న (శుక్రవారం) 22,122 మంది విద్యార్థులు 108 సూర్య నమస్కారాల కార్యక్రమానికి కూడా గిన్నిస్ రికార్డు లభించిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఆర్‌కే బీచ్ వద్ద లంగరేసిన 11 నౌకల్లో కూడా తూర్పు నావికాదళ సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ పాల్గొన్నారు.

# విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికి దిక్సూచి కావాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ పెంచిన డిఎ విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లతోపాటు ఆర్టిజన్స్ కు వర్తిస్తుందని అన్నారు. పెంచిన డిఎ ఈ సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి వస్తుందని తెలిపారు. పెంచిన డీఏతో విద్యుత్ సంస్థపై ప్రతి నెల 11.193 కోట్ల రూపాయల భారం పడుతుందని తెలిపారు. అయినా ఉద్యోగుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో పోటీ ప్రపంచంలో ప్రతి ఉత్పత్తికి విద్యుత్తు అనివార్యం అయ్యింది అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల పీక్ డిమాండ్ రాగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చిలో 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ వచ్చింది, గత ప్రభుత్వ కాలంతో పోలిస్తే అదనంగా 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఓ కుటుంబం మాదిరిగా శ్రమించి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యుత్ డిమాండ్ తీవ్రంగా పెరగనుంది రాష్ట్రంలో 202930 నాటికి 26,299 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది, 203435 నాటికి 33, 773 మెగావాట్ల



డిమాండ్ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందని వివరించారు. భవిష్యత్తు డిమాండ్ కు పెట్టిపు విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటినుంచే రాష్ట్ర ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యూ గ్రీన్ ఎనర్జీ పాలసీ2025 తీసుకువచ్చి 202930 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధంగా ఉండాలని, ప్రభుత్వం, విద్యుత్ ఉద్యోగులు ఒక ఆదర్శ కుటుంబం అని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. కార్యక్రమంలో ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రత్నాకర్, ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, 1104 యూనియన్ నేత సాయిబాబా, 327 యూనియన్ నాయకులు శ్రీధర్ , పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకుడు బేసిరెడ్డి, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకుడు శ్యామ్ మనోహర్, 1535 యూనియన్ నాయకులు వజీర్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు సత్యనారాయణ, ◌ెRపఖూ యూనియన్ నాయకులు కరెంటు రావుతదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి యోగా అసలైన సాధనం

(మొదటి పేజీ తరువాయి)

యోగా అనేది శరీర వ్యాయమమే కాకుండా జీవన విధానంలో భాగమని, ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆనందంగా ఉండాలని గవర్నర్ అన్నారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ యోగా ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన బహుమతి అని, "యోగా కేవలం వ్యాయామం కాదు, ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుందని, ఆరోగ్య సమస్యలకు ఇది ఉత్తమ పరిష్కారం" అని అన్నారు. యోగా చేయడానికి దృఢ సంకల్పం మరియు మంచి గురువు అవసరమని, యోగ సాధన ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం తోపాటు ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులలో యోగాభ్యాసం ద్వారా ఒత్తిడిని నివారిస్తుందని ఏకాగ్రతను పెంపొందిస్తుందని, ప్రతి పాఠశాలలో యోగా తరగతులు నిర్వహించాలని ఈ యోగ సాధన ద్వారా విద్యార్థులకు మానసిక స్పష్టత, శారీరక బలం మరియు ఏకాగ్రతను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు. యోగ ధ్యానం అనేది ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడు సాధనమని ప్రపంచ సమాజానికి యోగా అనే గొప్ప వరాన్ని అందించిన



మహర్షి పతాంజలి చిరస్మరణీయులను అన్నారు. క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన గడ్డ మన దేశమని, యోగాను అన్ని దేశాలకు చాటి చెప్పి వైద్యులకు పని లేకుండా ఆరోగ్యవంతులను కాపాడే సాధనమని అన్నారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు చురుకుగా పని చేస్తారని, అదేవిధంగా యోగ ఎలాంటి వ్యాధులనైన నయం చేసే సాధనమని అన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత అలవర్చుకోవాలని అన్నారు. జబ్బు వస్తే ఎంతో ఖర్చు పెడతారని దానికి ముందే ఆరోగ్యంగా ఉండడానికి యోగా లాంటి అలవాట్లను పాటించినట్లయితే అందరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఆరోగ్యశాఖ సెక్రటరీ క్రిస్టినాజో చొంగత్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్, యువతి యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై బండి సంజయ్ బాంబు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు కేంద్రమంత్రి బండి సంజయ్. ప్రభాకర్ రావు చాలామంది సంసారాలు నాశనం చేశారు.. జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు వెళ్లారు అని ప్రశ్నించారు.



ఫోన్ ట్యాపింగ్ విచారణలో భాగంగా సిట్ నోటీసులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. తాజాగా బండి సంజయ్ మాట్లాడుతూ.. 'అందరికంటే ఎక్కువ ఫోన్ ట్యాపింగ్‌పై ఆరోపణలు చేసింది నేనే. హైదరాబాదు, సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావు అనేక మంది ఉసురు పోసుకున్నారు. జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పజెప్పాలి. పెద్దాయన చెబితే ఫోన్ ట్యాపింగ్ చేశామని చెప్పారు. కేసీఆర్, కేటీఆర్‌కి ఇంకా ఎందుకు నోటీసులు ఇవ్వలేదు?. ఫోన్ ట్యాపింగ్‌కు కారణం కేసీఆర్, కేటీఆరే. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ అయ్యింది.

ప్రభాకర్ రావు సీఎంవో ఆఫీసుని అడ్డాగా చేసుకుని ఫోన్ ట్యాపింగ్ చేశారు. ఆయనకు రాచమర్యాదలు చేయడం బంద్ చేయండి. అందరి జీవితాలు నాశనం చేసిందే ప్రభాకర్ రావు. నన్ను పేపర్ లీక్ అయ్యిందని ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభాకర్ రావు అండ్ కో వారిని కాపాడే ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణను సర్వనాశనం చేసిందే కేసీఆర్ ఫ్యామిలీ. ప్రభాకర్ రావు ఇండియాకు వచ్చే ముందు కేటీఆర్ అమెరికా ఎందుకు పోయారు?. కేటీఆర్ అమెరికా పోయి ప్రభాకర్ రావుతో మాట్లాడిన తర్వాతనే ఆయన ఇండియాకు వచ్చాడు. నాకు సిట్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది.. విచారణకు హాజరవుతాను' అని స్పష్టం చేశారు.

# ఓఆర్ఆర్ దిగ్బంధానికి రెండు లక్షల మంది రైతులతో సిద్ధం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రైతుభరోసా జమకాని రెండు లక్షల మంది అన్నదాతలతో ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)ను దిగ్బంధిస్తామని మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీశ్‌రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న మండలాల్లో రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. అర్హులందరికీ నిధులు జమచేయకుంటే మహేశ్వరం, మేడ్చల్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి వంటి భారాస నేతల సహకారంతో దిగ్బంధ కార్యక్రమం చేపడతామన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 20వేల మందికి రైతుభరోసా జమకాలేదంటూ శనివారం జిన్నారంలోని అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన రైతు మహాధర్నాకు హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. 'ముఖ్యమంత్రి పటాన్‌చెరు నియోజకవర్గంపై పగపట్టడంలో అర్థం లేదు. ఆయన ఎనుమల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా



ఉన్న రైతులకు భరోసా ఇస్తామంటూ పటాన్‌చెరు, మేడ్చల్ నియోజకవర్గాల అన్నదాతలకు మొండిచేయి చూపడం సరికాదు. కొవిడ్ సమయంలో తీవ్ర ఆర్థిక కష్టాలున్నా.. రైతులకు కేసీఆర్ అండగా నిలిచారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చినప్పుడే రైతు భరోసా నిధులు జమచేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలి.

**కేసులు పెట్టినా.. ప్రజల పక్షాన పోరాడతాం**

గతంలో నేను మానకొండూరులో జరిగిన సమావేశంలో ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటే కేసు పెట్టారు. ఇప్పుడు కోతల రేవంత్ అంటే అదేపని చేస్తారేమో. ఎన్ని కేసులు పెట్టినా, నిర్బంధాలు, అక్రమ అరెస్ట్‌లు చేసినా.. రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేస్తాం. కోర్టులు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం తీరు మారడం లేదు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాలతో పోటీ పడి ఫార్ములా ఈ రేస్ పోటీలు నిర్వహిస్తే మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు పెట్టారు. ఎవరూ ఇష్టపడని అందాల పోటీలు నిర్వహించి పరువు తీశారు. సీఎం అనుచరులు ఇద్దరు మిస్ ఇంగ్లాండ్‌తో అనుచితంగా వ్యవహరించారు. ఇందుకు ముగ్గురు అధికారులతో కమిటీ వేయడమే నిదర్శనం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు '2028లో రప్పా రప్పా 3.0 లోడింగ్' అంటూ ప్రదర్శించిన ఫ్లెక్సీలు చర్చనీయాంశమయ్యాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నుంచి పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి)

జియోలాజికల్, జియో టెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతోపాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య అంశాలు, మెకానికల్, విద్యుత్ డిజైన్లు, పర్యావరణ, రక్షణ చర్యలపై అధ్యయనాలు చేశాక వ్యాప్కోస్ డీపీఆర్ సిద్ధం చేస్తుంది. ప్లాంట్ నిర్మాణానికి పట్టే సమయం, వ్యయం, ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ అమ్మకాలకున్న అవకాశాలనూ అందులో వివరిస్తుంది.

ఇదో... ఎత్తిపోతల విద్యుత్ కేంద్రం

పీఎస్‌పీ... జల విద్యుదుత్పత్తి కేంద్రం మాదిరిగానే పనిచేస్తుంది. కృష్ణా నదిపై నిర్మించిన శ్రీశైలం జల విద్యుత్కేంద్రంలో వరదనీటి ప్రవాహ ఉద్ధృతికి టర్బైన్లు తిరగడంతో కరెంటు ఉత్పత్తవుతుంది. పీఎస్‌పీలో... నది లేని ప్రాంతంలో రెండు రిజర్వాయర్లు నిర్మిస్తారు. అడుగున ఉన్న రిజర్వాయర్ నుంచి ఎత్తయిన ప్రదేశంలో ఉన్న మరో రిజర్వాయర్‌లోకి నీటిని పంపింగ్ చేస్తారు. తర్వాత అందులో నుంచి నీటిని తిరిగి కిందికి వదలడం ద్వారా టర్బైన్లను నడిపి విద్యుదుత్పత్తి చేస్తారు. ప్రస్తుతం మేడిపల్లి ఉపరితల గనిలో 157 మీటర్ల లోతున ఏడాది పొడుగునా భారీ పరిమాణంలో వర్షపు నీరు నిల్వ ఉంటోంది. బొగ్గు గని ఉపరితలంపై 9.64 మిలియన్ క్యూబిక్ మీటర్ల పరిమాణంలో నీటి నిల్వ



కోసం సుమారు 2,350 మీటర్ల పొడవు, 23 మీటర్ల లోతులో కొత్త రిజర్వాయర్‌ను నిర్మిస్తారు. గనిలో ఉన్న నీటిని ఉపరితలంపై నిర్మించే రిజర్వాయర్‌లోకి పగటిపూట తక్కువ ధరలకు లభించే సౌరవిద్యుత్ వినియోగించి మోటార్లతో ఎత్తిపోస్తారు. తర్వాత... రాత్రిపూట అదే నీటిని కిందనున్న ఉపరితల గని రిజర్వాయర్‌లోకి మళ్లీ వదులుతారు. ఈ నీరు కిందకు అధిక వేగంతో వచ్చే సమయంలో టర్బైన్లను నడిపితే విద్యుదుత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి ఎత్తిపోయడం(పంపింగ్), అక్కడ నిలువ చేసిన నీటిని తిరిగి కిందికి వదలడం ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నందున దీనిని పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు అని పిలుస్తున్నారు. మొత్తంగా... పగటిపూట మిగులుగా ఉన్న సౌరవిద్యుత్‌ను వాడుకుని, తిరిగి రాత్రిపూట కరెంటును ఉత్పత్తి చేసి రాష్ట్రానికి తక్కువ ధరకే ఇవ్వాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. అప్పుడు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కరెంటు కొనాల్సిన అవసరమూ ఉండదు. దీంతో రాష్ట్ర డిస్కంలపై ఆర్థికభారం తగ్గుతుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

- ప్రతి ఒక్కరూ యోగా అలవాటుచేసుకోవాలి
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ వేయి స్తంభాల ఆలయంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమెతో పాటు స్థానిక శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ... "యోగం భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి ఒక గొప్ప వరం. యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుంది. యోగా వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తాయి. శరీరంలోని ప్రతి అవయవానికి ఇది మేలు చేస్తుంది," అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 177 దేశాలు ఐక్యరాజ్యసమితిలో యోగా ప్రాముఖ్యతను గుర్తించి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, యోగాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంప్రదాయంగా అభివర్ణించారు.ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం వంటి సాధనలను అలవాటుచేసుకోవాలని సూచించారు. ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో యోగా కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

**రుద్రేశ్వరుడి ఆలయాన్ని దర్శించుకున్న ఎంపి కావ్య**

కార్యక్రమానంతరం ఎంపీ డాక్టర్ కడియం కావ్య వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమెకు తీర్థప్రసాదం, శేషవస్త్రాలు, ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, ఆయుష్ విభాగం అధికారులు, ఇతర స్థానిక నేతలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గంగారం పోలీస్ బెటాలియన్ లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు.

- శారీరక, మానసిక సమస్యలకు యోగ పరిష్కారం.
- బెటాలియన్ దళాధిపతి పెదబాబు.

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు: ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని సత్తుపల్లి మండలం, బి.గంగారం గ్రామం పోలీస్ బెటాలియన్ దళాధిపతి పెదబాబు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శనివారం బెటాలియన్ ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.యోగ ఆసనాలు , సూర్య నమస్కారాలు పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది, విశ్వశాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బెటాలియన్ దళాధిపతి పెదబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో యోగా, ధ్యాన శిక్షకులుగా పనిచేస్తున్న వెంకటరెడ్డి మాట్లాడుతూ,ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు.యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు, దానికి వయసుతో సంబంధం లేదు అని మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు. అనంతరం యోగ శిక్షకులను కమాండ్ పెదబాబు, అదనపు కమాండెంట్, సహాయ కమాండెంట్ రంగారెడ్డి ఇతర అధికారులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ అధికారులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు...

- ప్రతిరోజు యోగా చేయటం వలన ఆరోగ్యంగా ఉంటాం.....
- శ్రీ గ్లోబల్ హైస్కూల్ నాగులవంచ కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి.

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ఉన్నటువంటి శ్రీ గ్లోబల్ హై స్కూల్లో 11వ అంతర్జాతీయ యోగా వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ప్రతిరోజు యోగా చేయటం వలన శారీరిక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరిగి ఒత్తిడి తగ్గుతుందని ముఖ్యంగా పిల్లలు ఈ యొక్క యోగానీ ప్రతిరోజు వారి యొక్క జీవితంలో




అలవర్చుకున్నట్లయితే శరీరం నిత్యం ఉత్తేజంగా ఉంచుకోవడానికి ఓ మంచి సాధనమని ఒక్కొక్క ఆసనంలో ఒక్కొక్క హెల్త్ బెనిఫిట్స్ ఉంటుందని పాఠశాల కరస్పాండెంట్ అయిన ఇనుకుల దివాకర్ రెడ్డి వివరించడం జరిగింది. పిల్లలు వేసినటువంటి వివిధ ఆసనాలను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ అయినటువంటి వాహిని , సుధాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ అయినటువంటి తన్నీరు రామారావు , వైస్ ప్రిన్సిపాల్ చాపలమడుగు తిరుపతిరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.





# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ఒత్తిడిని దూరం చేసి మానసికానందాన్ని, శారీరకంగా దృఢంగా మార్చే దివ్యఔషధమే యోగా అని అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో యోగా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం మని అన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (ఏఆర్)కుమారస్వామి, ఏసిపి (ఏఆర్) సుశీల్ కుమార్, నరసయ్య, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, నాగుల్ మీరా, సిఐలు మోహన్ బాబు, స్వామి, శ్రీహరి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



# చిన్నారులకు విద్యను దూరం చేయకండి!

- దారా సర్వేశ్వరరావు (రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి)

సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు: పిల్లలకు చదువును దూరం చేయవద్దు. విద్య ప్రతి ఒక్కరికి ముఖ్యమైనది, ముఖ్యంగా పిల్లలకు. ఇది వారి భవిష్యత్తును నిర్ధారిస్తుంది మరియు వారి జీవితాలను మెరుగుపరుస్తుంది. బాల్యంలో విద్యను కోల్పోతే, అది వారి అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. కాబట్టి, పిల్లలను చదువుకు దూరం చేయకుండా, వారికి విద్యను అందించడానికి కృషి చేయాలని ఖమ్మంజిల్లా, సత్తుపల్లి పట్టణానికి చెందిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి దారా సర్వేశ్వర రావు అన్నారు.మండల పరిధిలోని చంద్రాయపాలెం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్, పెన్సిల్స్,పెన్నులు, స్కేల్స్, క్రేయాన్స్, స్కెచ్ పెన్నులు,గమ్ బాటిల్స్,సార్పనర్స్,పౌచులు సర్వేశ్వరరావు కుమారుడు దారా సాయి చరణ్ ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు దారా రమాకుమారి మాట్లాడుతూ, తమ కుమారుడు సాయి చరణ్ చేసే సాయం చిన్నది కావచ్చు కానీ ఎంతో విలువైన, వెల కట్టలేని విజ్ఞానం చిన్నారులు పొందటానికి దోహద పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, టి.ఎస్.ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జి.ఎస్.ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతిరోజు యోగా చేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



జీవన శైలి, పని వత్తిడి వల్ల అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతి దినం యోగా భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మర్రికుంట గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. జిల్లా యోగా ప్రధాన కార్యదర్శి సుగుణ యోగాభ్యాసం చేయించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారత దేశంలో మన పూర్వీకులు యోగ చేయడం జీవితంలో భాగంగా ఉండేదని, దీనిని 2014 లో భారత ప్రధాని జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా అమలు అయ్యేటట్లు చేశారన్నారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం పాటించడానికి కారణం జూన్ 21న సూర్య కాలం మిగతా రోజులకంటే ఎక్కువ సమయం ఉంటుందన్నారు. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తి కలుగుతుందన్నారు.అదేవిధంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్టు తెలిసిన, వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డా. మంజుశ్రీ , డా. ఒమర్ అలీ, డా. జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరస్తుడును అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్థుడు అయిన నేనవత్ అఖిల్, 23 సం. ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## శ్రీ ఆదర్శలో యోగా దినోత్సవం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

విద్యార్థుల మనోవికాసానికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో యోగ విశిష్టతను తెలుపుతూ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే యోగ చేయించారు. యోగా జ్ఞాన సంపద విద్యార్థులకు, యువతకు ఎంతో అవసరమని తెలిపారు. యోగా విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. యోగా వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. యోగా చేయటం వల్ల విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు జొన్నలగడ్డ శ్రీనివాస్, అమరబోయిన సురేష్, పార్వతి, నాగదుర్గ, త్రివేణి, శైలజ, చందన, సుజాత, ప్రశాంతి పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీల నేతలతో ఆర్డీఓ సమావేశం!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల నేతలతో కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్ శనివారం ఖమ్మం జిల్లా, సత్తుపల్లి పట్టణంలో గల తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమయ్యారు. నూతన ఓటర్ల నమోదుకు ,మరణించిన వారి పేర్లు గుర్తింపుకు బి.ఎల్.ఓ.లకు గ్రామాలలో, వార్డులలో పార్టీల నేతలు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత,జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, తెలుగుదేశం సీనియర్ నేత బొంతు భాస్కరరావు,జనసేనా పార్టీ నేతలు, ఐదు మండలాల తహశీల్దార్ లు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బ్యాంకులపై చర్యలు తీసుకోవాలి

- **ఎంహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్**

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**



పంటలు సాగు చేసుకోవడానికి ప్రభుత్వం రైతులకు భరోసాగా మారుతుంటే, కొన్ని బ్యాంకులు రైతులను ఇబ్బందుల్లోకి నెట్టుతున్నాయని ఎంహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుబంధు వంటి పథకాల ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, బ్యాంకులు వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. మహిళా సంఘాల్లో తీసుకున్న రుణాలు, పర్సనల్ లోన్లు, పాత బాకాయిలను కారణంగా చూపిస్తూ రైతులకు రైతుబంధు సహాయం నిలిపివేస్తున్న దుర్మార్గాన్ని ఆయన విమర్శించారు. రైతులు పెట్టుబడిలేక వ్యవసాయంలో నష్టపోతున్న సమయంలో ప్రభుత్వ సహాయం కొరకు ఎదురు చూస్తున్నారు. అటువంటి సమయంలో బ్యాంకులు రైతులపై ఆర్థిక ఒత్తిడి తేవడం అన్యాయమన్నారు. ఇది ప్రభుత్వ సంకల్పాన్ని నీరుగార్చే ప్రయత్నంగా అభివర్ణించారు.

ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, ఇలాంటి బ్యాంకులపై తగిన చర్యలు తీసుకోవాలని, రైతులను భరోసాతో ముందుకు నడిపించే విధంగా వ్యవహరించాలంటూ మైస ఉపేందర్ మాదిగ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

- **మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఎటువంటి ముందస్తూ నోటీసులు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరిపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టులు చేయడం ద్వారా ప్రజల గొంతును అణిచివేయాలన్న ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఇలాంటి చర్యలకు ప్రజలు తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని నామ పేర్కొన్నారు. పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని, ఆయనపై పెట్టిన అన్ని తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్రలతో బీఆర్ఎస్ పార్టీ వెనక్కి తగ్గదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం ఇంకా ఉధృతమవుతుందని నామ స్పష్టం చేశారు.

# అభివృద్ధి... సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- **అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు**
- **తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**





పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్త పేట గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేద వారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు.

మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు తెలిపారు.

రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ , రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో రూ. మూడు కోట్ల 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.







## ఆర్టీసీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాల్ని నిర్మిద్దాం

- **ఎస్ డబ్ల్యు ఎఫ్ ప్రధాన కార్యదర్శి విఎస్ రావు.**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐక్య పోరాటాలు నిర్మిద్దామని,గత అనుభవాలతో జేఏసీల నిర్మాణంలో భాగస్వామ్యం అవుదామని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్ రావు పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం ఖమ్మంలోని నేపాల్ దేవ్ భట్టాచార్య నగర్,యర్రా శ్రీకాంత్ ప్రాంగణం (ఐఎంఎ హాల్)లో వీరాంజనేయులు, అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రభాకర్, అధ్యక్షవర్గంగా ఏర్పాటైన ప్రతినిధుల సభలో విఎస్ రావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.అన్ని రీజియన్ ల నుండి ప్రతినిధులు నివేదిక పై చర్చల్లో పాల్గొన్నారు.ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో వస్తున్న సమస్యలపై రాష్ట్ర కార్యదర్శి రవీందర్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టగా,ఖమ్మం రీజియన్ నుండి బాణాల రాంబాబు బలపరుస్తూ మాట్లాడారు. ఆర్టీసీలో మహిళా సమస్యలు పరిష్కరించాలని డిపోలలో పని ప్రదేశాల్లో వారికి కనీస వసతులు కల్పించాలని సరిత తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, ఉపేంద్రాచారి తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.రెండు తీర్మానాలను మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రతినిధుల సభలో ముందుగా రాష్ట్ర కార్యదర్శి జల్లా పద్మావతి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ప్రతినిధులు మనం పాటించి అమరులకు నివాళులర్పించారు. ప్రతినిధుల సభ చర్చలలో ఖమ్మం రీజియన్ నుండి రాంబాబు నల్గొండ నుండి నరసింహ వరంగల్ నుండి ఉపేంద్రాచారి కరీంనగర్ నుండి రాపల్లి రాజయ్య మహబూబ్ నగర్ నుండి గోపాల్ పాల్గొన్నారు.

## వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభం

- **ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ బోధన**
- **పెద్దమందడి ఎంఈఓ బాణం విష్ణు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి మండలం వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఇంగ్లీష్ మీడియం విభాగాన్ని ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు తెలిపారు. శనివారం గ్రామ పెద్దలతో కలిసి ఉపాధ్యాయులు లాంఛనంగా ఇంగ్లీష్ మీడియం విభాగాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా బాణం విష్ణు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, నైపుణ్యం, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సామాజిక అంశాల పైన కూడా వారికి అవగాహన పెంచే విధంగా విద్యా బోధన ఉంటుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలని అన్ని వసతులు ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలకు తప్పకుండా పంపించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. తప్పకుండా విద్యార్థులు తమకు నచ్చిన మాధ్యమాన్ని ఎంచుకొని, పై చదువులు చదివి భవిష్యత్తులో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు, పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, స్కూల్ చైర్మన్ కావాలి ఇందిరమ్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, దిండు రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే శేఖర్, చందు రెడ్డి, ఐ ఆంజనేయులు, గుండెల ఆంజనే, దయ్యాల అంజన్న, పట్నం సత్యన్నా, జగత్ రెడ్డి, సురేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ,మద్దిగట్ల మోజర్ల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ దే విజయం

- **స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి**
- **పెద్దమందడి మండల బిఆర్ఎస్ నాయకులు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం ఏర్పాటు చేశారు.స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మండల బిఆర్ఎస్ నాయకులు అల్వాల గ్రామంలో పర్యటించి ప్రజలు మమేకం కావాలని 19నెలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించరు.ప్రజలు స్థిర నిర్ణయానికి వచ్చారని కె. సి. ఆర్. హయాంలో జరిగిన సంక్షేమం,నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎట్లా నిర్వీర్యం అయినాయో స్పష్టమైన అవగాహనతో ప్రజలు ఉన్నారని టిఆర్ఎస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ మన్నెపు రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్ట శ్రీనివాస్ రెడ్డి,సేనాపతి, కుమార్ యాదవ్, రాములు,సురేష్,శ్రీను వాసుగౌడ్,చెన్నయ్య, అల్వాల గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి,వెంకట్ రాములు,బాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,ఉమేష్,శ్రీనివాస్ రెడ్డి, తిమ్మారెడ్డి, సునీల్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,బాలకృష్ణ యాదవ్,రవీందర్ రెడ్డి,హరీష్ యాదవ్,కృష్ణ యాదవ్,గట్టన, నరసింహ,గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిగట్ల మోజర్ల పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం

- **ప్రస్తుత జీవన విధానంలో యోగా కు ఎంతో ప్రాధాన్యం ఉంది**
- **ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

మద్దిగట్ల మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రస్తుత జీవన విధానంలో యోగాకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. యోగా వలన మన శరీరానికి ఆరోగ్యము ఆనందము కలుగుతుంది.ఏ పని అయినా సులభంగా చేయడానికి వీలవుతుంది. ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం వేళలో ఈ యోగాసనాన్ని అవలంబిస్తే శరీరము వజ్రతల్యమవుతుందని తెలియజేయడం జరిగింది.అనంతరం సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ భగవంతు యోగాసనాల ప్రక్రియ నిర్వహించడం జరిగింది. మొదట ప్రార్థన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి చలన క్రియలు,మెడ తల తిప్పడం వంటి వాటిని చేయడం జరిగింది.యోగాసనాలలో తలాసన,వృక్షాసనాలు వేయించడం జరిగింది.కూర్చుని భద్రాసన,వజ్రాసనం వేయడం జరిగింది.కపాలా బాతి క్రియను చేయించడం జరిగింది.ప్రాణాయామాలలో నాడీ శోధన ప్రక్రియలో అనులోమ విలోమ ప్రక్రియ శ్వాస మీద ధ్యాస వంటి ధ్యాన కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రణధీవ్, పి వెంకటస్వామి, గద్వాల కృష్ణ, పుల్లయ్య, వాణి ప్రభ, మధుసూదన్, ఏ వెంకటస్వామి, ఎం వెంకటస్వామి, చిన్నారెడ్డి , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
ఆదివారం-22- జూన్ 2025



# యుద్ధం.. దేశాధినేతల వైఫల్యాలకు అద్దం



యుద్ధాలు ఆగాలి, మనుషులు గెలవాలి, ప్రతి మరణం వెనుక ఒక కుటుంబం ఉంటుందన్న జ్ఞానం మన నేతలకు తెలియదా? యుద్ధోన్మాదం ఎన్నో ఆశలను ఆశయాలను చిదిమేస్తున్నా, యుద్ధం పరిష్కరించిన సమస్య లేదని తెలిసినా నిత్యం రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకున్నారు దేశాధినేతలు. యుద్ధం ప్రభావాలు విస్తృతంగా వ్యాపించి ఉంటాయి, దీర్ఘకాలికంగా లేదా స్వల్పకాలికంగా ఉండవచ్చు. సైనికులు యుద్ధాన్ని పౌరుల కంటే భిన్నంగా అనుభవిస్తారు. యుద్ధ సమయాల్లో ఇద్దరూ బాధపడుతున్నప్పటికీ, ముఖ్యంగా మహిళలు, పిల్లలు దారుణాలకు గురవుతున్నారు.గత దశాబ్దంలో సాయుధ పోరాటాలలో మరణించిన వారిలో రెండు మిలియన్ల మంది వరకు పిల్లలే. యుద్ధాలు విస్తృతమైన భావోద్వేగ మానసిక ఒత్తిడిని సృష్టిస్తాయి. ప్రతి ప్రాణం వెనుక ఒక తల్లి ప్రసవ వేదన ఉంది. జూన్ 2025లో ఇరానియన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఇరాన్ ప్రతీకార క్షిపణి దాడులతో తీవ్రతరం అయిన ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం వినాశనానికి దారితీసింది. ఇరాన్‌లో 263 మంది పౌరులు, ఇజ్రాయెల్‌లో 24 మందితోసహా 657 మందికిపైగా మరణించారు. వేలాదిమంది గాయపడ్డారు, స్థానభ్రంశం చెందారు. జి7 శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సహా శాంతి కోసం ప్రపంచవ్యాప్తంగా పిలుపునిచ్చినప్పటికీ సంఘర్షణ కొనసాగుతోంది. ఇరాన్ ఇజ్రాయెల్ వివాదం స్పష్టమైన కేస్ స్టడీగా ఉండటంతో, లోతైన అపనమ్మకం, సంకుచిత ప్రయోజనాలు, దేశీయ రాజకీయాలు, వ్యవస్థాగత వైఫల్యాలలో సమాధానం ఉంది. ఇజ్రాయెల్, ఇరాన్ అణు ఆశయాలను అస్తిత్వముప్పుగా భావిస్తోంది, నటాంజ్, ఫోర్డోలను లక్ష్యంగా చేసుకున్న 'ఆపరేషన్ రైజింగ్ లయన్' వంటి ముందస్తు దాడులను సమర్థిస్తోంది. ప్రతిగా ఇరాన్ ఈ దాడులను సార్వభౌమాధికార ఉల్లంఘనలుగా భావిస్తోంది.

టెల్ అవీవ్, హైఫా వంటి ఇజ్రాయెల్ నగరాలపై క్షిపణి దాడులను ప్రేరేపించింది. ఇరాన్ అణుబాంబును నిర్మిస్తున్నట్లు యుఎస్ నిఘా వర్గాలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. అయినప్పటికీ హిజ్బుల్లా వంటి ప్రాక్సీలకు ఇరాన్ మద్దతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయెల్ భయాలు తీవ్రతను పెంచాయి. దశాబ్దాల శత్రుత్వంలో పాతుకుపోయిన ఈ పరస్పర చర్య రెండు వైపులా దౌత్యంపై సందేహాస్పదంగా ఉంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ రాయితీలను బలహీనతగా భావిస్తారు. కఠినమైన దేశీయవర్గాలు తరచుగా రాజకీయ లాభం కోసం యుద్ధాన్ని కొనసాగిస్తాయి. ఇజ్రాయెల్‌లో అవినీతి ఆరోపణలు, గాజాపై విమర్శలను ఎదుర్కొంటున్న ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంకీర్ణం, యుద్ధం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టింది, దేశాన్ని ఏకంచేసింది. ఇరాన్‌లో కమాండర్ హోస్సేన్ సలామి వంటి నాయకుల హత్య జాతీయవాదులను, పాలన విమర్శకులను కూడా సార్వభౌమాధికారం చుట్టూ తిప్పింది. ఇజ్రాయెల్ దాడులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు ఇవ్వడం, శిఖరాగ్ర సమావేశం నుంచి ముందస్తుగా నిష్క్రమించడంతోపాటు, సమష్టి దౌత్యానికి పరిమిత నిబద్ధతను సూచించింది. యూరోపియన్ నాయకులు గల్ఫ్ మధ్యవర్తుల ద్వారా అణు చర్చల కోసం ఒత్తిడి చేశారు. కానీ అమెరికా పరపతి లేకుండా, వారి ప్రయత్నాలు విఫలమవుతాయి. ఇరాన్‌తో జతకట్టిన రష్యా, చైనా బలమైన జోక్యం కంటే తమ సొంత ప్రయోజనాలకు రష్యాకు ఉక్రెయిన్, చైనాకు చమురు ప్రాధాన్యత ఇస్తారు. ప్రధాన శక్తులు పొత్తులు వ్యూహాత్మక లక్ష్యాలను సమతుల్యం చేస్తున్నందున ఈ విచ్ఛిన్నం ఏకీకృత చర్యను బలహీనపరుస్తుంది.శాంతి ప్రోత్సాహకాల కంటే ఆర్థిక వ్యూహాత్మక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నప్పుడు యుద్ధాలు కొనసాగుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ, దాని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇజ్రాయెల్ దాడులు చమురు ధరలను పెంచాయి. ప్రపంచ మార్కెట్లను బెదిరించాయి.

ఇజ్రాయెల్‌తో ఇరాన్ వ్యతిరేక అక్షంలో భాగమైన సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాలు వివాదం విస్తృతమైతే ప్రతీకార చర్యలను ఎదుర్కొంటాయి. ప్రధాని మోడీ నేతృత్వంలోని భారతదేశం ఈ సమతుల్య చర్యకు ఉదాహరణగా నిలుస్తుంది. చాబహార్ నౌకాశ్రయం ద్వారా ఇరాన్‌తో ఆర్థిక సంబంధాలను కాపాడుకుంటుంది. మోడీ తటస్థ వైఖరి యుఎన్ / ఎస్‌సిఓ అమరికలను తప్పించుకుంటూ సంభాషణను కోరడం భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి లెక్కించిన ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. కానీ అది ధైర్యమైన మధ్యవర్తిత్వాన్ని పరిమితం చేస్తుంది. దేశాలు స్వార్థానికి ప్రాధాన్యత ఇస్తాయి, యుద్ధాన్ని ఆపడానికి సమష్టి సంకల్పాన్ని తగ్గిస్తాయి. అంతర్జాతీయ సంస్థల వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ యంత్రాంగాలు తరచుగా శాంతిని అమలు చేయడంలో విఫలమవుతున్నాయి. వీటోల ద్వారా అడ్డుకోబడిన ఐక్యరాజ్య భద్రతా మండలి, బైండిరగ్ తీర్మానాలను ఆమోదించడానికి కష్టపడుతుండగా, అణుప్రదేశాలపై దాడులను ఐఎఇఎ ఖండిరచడం అమలులో లేదు. ఇరాన్‌ను ఖండిస్తూనే ఇజ్రాయెల్ ఆత్మరక్షణకు మద్దతు ఇవ్వడం జి7 ప్రతిస్పందన దాని తటస్థత, క్షీణింపజేసే పక్షపాతాన్ని వెల్లడిస్తుంది. ఇరాన్‌లోని ఫరాబి హాస్పిటల్ ఇజ్రాయెల్‌లోని సోరోకా మెడికల్ సెంటర్‌పై దాడులు వంటి అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలు అదుపు లేకుండా పోతాయి. నిబంధనలు దెబ్బతీస్తాయి. పౌర రక్షణ పట్ల రెండు వైపులా నిర్లక్ష్యంగా కనిపిస్తుంది. మానవ స్వభావం సైద్ధాంతిక విభజనలో భాగంలో, యుద్ధం మానవ ధోరణి కారణంగా కొనసాగుతుంది. దేశాధినేతలు సోషల్ మీడియా ధ్రువీకరించబడిన అభిప్రాయాలను ప్రతిబింబిస్తుంది. కొందరు ఇజ్రాయెల్ దాడులు వీరోచితంగా ప్రశంసించారు, మరికొందరు వాటిని ఖండిరచారు. ప్రచారం ద్వారా విస్తరించబడిన ఈ సరిదిద్దలేని భావజాలాలు రాజీని దూరం చేస్తాయి. ఇరానియన్లు, ఇజ్రాయెలీయుల కోసం ప్రతిపాదించబడిన సాంస్కృతిక మార్పిడులు, ప్రత్యర్థులను మానవీకరించగలవు. కానీ పాతుకుపోయిన ద్వేషాలు అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటాయి. యుద్ధాన్ని ఆపడానికి ఈ అడ్డంకులను అత్యవసర, బహుముఖ చర్యల ద్వారా అధిగమించాలి. నిజమైన నిబద్ధతతో కూడిన శిఖరాగ్ర సమావేశాలు ఫలవంతమైన పరిష్కారం చూపగలవు. చర్చలు విశ్వాసాన్ని పెంచుతాయి. ఐక్యరాజ్యసమితి లేదా ఖతార్ నేతృత్వంలోని శిఖరాగ్ర సమావేశం పునరుద్ధరించగలదు. తక్షణమే మానవాళికోసం రెండు దేశాలు యుద్ధాన్ని ఆపాలి.

# మాటల మాంత్రికుడు పాత్రో



తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సినిమాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భానుసారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అనుగుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్నదన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువ మంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండితెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్య తరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్టపడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు. గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్బై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాల చందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలక పాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్ పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్ పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతికుమార్‌తో కలసి పలు చిత్రాలకు పనిచేశారు. గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్‌పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభించారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభించింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమ కూర్చారు. 125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. ''హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం''... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.

# రాయలసీమకు నామకరణం చేసిన తాత్వికుడు చిలుకూరి

దాదాపు 130 సంవత్సరాలు దత్తమండలాలు , సీడెడ్ జిల్లాలు అంటూ అవమాన కరంగా పిలుచుకునే ప్రాంతానికి రాయలసీమ అని గౌరవ ప్రదంగా పిలుచుకునే నామకరణం చేసింది చిలుకూరి నారాయణ రావు. 1946లో ఒక రేడియో ప్రసంగంలో చిలుకూరి నారాయణరావు తాను రాయలసీమ అన్న పేరును సూచించినందుకు గర్వపడు తున్నానని చెప్పుకోవటాన్ని ఎవరూ ఖండిరచలేదు. కాబట్టి ఈ పేరును చిలుకూరి నారాయణ రావే పునరుద్ధరించి ఉంటాడని భావిస్తున్నారు. 1800 సంవత్సరంలో నిజాం నవాబు ఎలుబడిలో ఉన్న నేటి సీమ ప్రాంతం సైనిక ఒప్పందంలో భాగంగా ఆంగ్లేయులకు నిజాము వదిలి వేయించు కున్నారు. అందుకే నాటి నుంచి సీడెడ్ జిల్లాలు అని పిలిచే వారు. సీడెడ్ అంటే అర్థం వదిలివేయించు కోవడం ఈ పేరు అవమానకరంగా ఉన్నదన్న పేరుతో ఆంగ్లేయులు దత్త మండలాలు అని కూడా పిలిచారు. ఇలా 1928 వరకు సాగింది. ఉత్తరాంధ్రకు చెందిన చిలుకూరి నారాయణరావు తెలుగు అధ్యాపకుడిగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో చేరారు. ఈ ప్రాంతంలోని గొప్పతనాన్ని పరిశీలించి, ఇంత గొప్ప చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతానికి అవమాన కరంగా సీడెడ్ , దత్తమండలాలు అని పిలవడం సరికాదని భావించారు. 1928 నవంబరులో ఆంధ్ర మహాసభలు నంద్యాలలో జరిగాయి. ఆ సభలలో సీమ నేతల కోరిక మేరకు 17,18 తేదీన దత్తమండలాల ప్రథమ మహాసభ కడప కోటి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో చిలుకూరి నారాయణ రావు, ఘన చరిత్ర కలిగిన ఆ ప్రాంతానికి దత్త మండలం , సీడెడ్ జిల్లాలు అని పిలవడం సరికాదని శ్రీకృష్ణ దేవరాయలు ఏలిన ప్రాంతం కనుక రాయలసీమ అని పేరు పెట్టాలని ప్రతిపాదించారు. ఆ సభలో పాల్గొన్న పప్పూరి రామాచార్యులు , నీలం సంజీవరెడ్డిలు బల పరచడంతో సభ ఆమోదించింది. నాటి నుంచి రాయలసీమగా మారింది. డా. చిలుకూరి నారాయణ రావు (ఆగష్టు 9, 1889 జూన్ 22, 1951) భాషావేత్త, చరిత్ర కారులు, సంస్కృతాంధ్ర పండితులు. మద్రాసు విశ్వ విద్యాలయంలో తొలిసారిగా తెలుగు సాహిత్యంలో పి.హెచ్.డి. చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఖురాన్ గ్రంథాన్ని అనువదించిన తొలివ్యక్తి చిలుకూరి నారాయణ రావు కావడం గమనార్హం. ఆయన విశాఖపట్నం జిల్లా, పొందూరు సమీపంలోని ఆనంద పురంలో 1889, ఆగష్టు 9 న జన్మించారు. తండ్రి భీమాచారి. తల్లి లక్ష్మమ్మ. మాతృభాష కన్నడం. ఆయన శ్రీకాకుళం మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, పర్లాకిమిడి, విజయనగరం లోని మహారాజా కళాశాలలో చదివి పట్టభద్రులయ్యారు. మద్రాసు విశ్వ విద్యాలయం నుండి తెలుగు, కన్నడం భాషలలో ఎం.ఏ. పట్టా పొందారు. పదకొండవ శతాబ్దం నాటి ఆంధ్ర భాష గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఉత్తర సర్కారు జిల్లాలలో ఇంగ్లీషు బోధన విధానం ప్రచారం చేయటానికి కొంతకాలం పాఠశాల పరీక్షకులుగా పనిచేశారు. తరువాత అనంతపురం దత్త మండల కళాశాల (తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ)లో ఆంధ్రోపన్యాసకులుగా చాలాకాలం పని చేశారు. ఆయన ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చే 'కళాప్రపూర్ణ' బిరుదును, కాశీ సంస్కృత విద్యాపీఠంచే 'మహోపాధ్యాయ' బిరుదును పొందారు. 'ఆంధ్ర బెర్నార్డ్ షా' అనే బిరుదుకూడ ఆయనకు దక్కింది. చిలుకూరి నారాయణరావు గిడుగు రామ్మూర్తితో పాటు వ్యావహారిక భాషా ఉద్యమ ప్రచారానికి విశేష కృషి చేశారు. 1933 లో జరిగిన అభినవాంధ్ర కవిపండిత మహాసభ, నారాయణరావు అధ్యక్షతన ఆధునిక వ్యవహారిక భాషనే బోధన భాషగా ఉపయోగిం చాలని తీర్మానించింది. ఆలంకారికులు, వైయాకరణుల మధ్యలో తెలుగు కవులు నలిగి పోయారని భావించారు. అందుకే 1937లో వెలువరించిన ఆంధ్ర భాషా చరిత్రను అప్పట్లోనే వాడుక భాషలో రాశారు. మద్రాసు విశ్వ విద్యాలయంలో 1930 ఫిబ్రవరి ఆరోతేదీన తొలి సారిగా తెలుగు సాహిత్యంలో పిహెచ్.డి. చేసిన పండితుడు ఆయనే. ఆయన 240 గ్రంథాలు వ్రాశారు. ఒకలక్షా యాభైవేల తెలుగు సామెతలు సేకరించారని చెపుతారు. నవ్య సాహిత్య పరిషత్తు తొలి అధ్యక్షునిగా పని చేశారు. శ్రీకృష్ణదేవరాయ విద్యా పరిషత్తు వ్యవస్థాపక అధ్యక్షులుగా, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలు ద్రావిడ భాషలని కాల్డ్ వెల్ పండితుని సిద్ధాంతంతో చిలుకూరి విభేదించారు. తమిళ, మలయాళ భాషలకు సన్నిహిత సంబంధం ఉంది, తెలుగు భాషకు తక్కిన ద్రావిడ భాషలతో సంబంధం లేదు, స్వతంత్రమైన స్థానం ఉందన్న గ్రియర్‌సన్ వాదనతో చిలుకూరి ఏకీభవించారు. తెలుగు లోకి ఖురాన్ గ్రంథాన్ని అనువ దించిన తొలి వ్యక్తి చిలుకూరి నారాయణ రావు. మొదటి ''తెలుగు కురాను'' (1925), రెండవ ముద్రణ 1938 పీఠికలో ఆయన ఇలా అన్నాడు ''ఎన్నియో సమయములందు హిందువులకు, ముస్లిములకు కలిగిన కలహముల వలన ఆపద రానున్నపుడు ఈ యాంధ్రానువాదము ఈ రెండు మతముల వారికిని సామరస్యమును కుదిరించినది. ఇదియే గ్రంథకర్తకును, గ్రంథ ప్రకాశకులకును బహుమానము''. అని పేర్కొన్నారు. ఉమర్ ఖయ్యూమ్ వ్రాసిన రుబాయత్‌లను ముత్యాల సరములు అనే పేరుతో తెలుగులో వ్రాశారు. ఆయన 1951, జూన్ 22 న పుట్ట కురుపు వ్యాధి వలన చెన్నైలో పరమ పదించారు.

# 9 నెలల కనిష్టానికి.. మేలో కీలక రంగాల ఉత్పత్తి మందగింపు

భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం స్పష్టమవుతోంది. ఈ ఏడాది మేలో అత్యంత కీలకమైన ఎనిమిది ప్రధాన పరిశ్రమల రంగాల ఉత్పత్తి పడకేయడమే ఇందుకు నిదర్శనం. గడిచిన నెలలో మౌలిక వసతుల రంగాలు ఉత్పత్తి ఏకంగా 0.7 శాతానికి మందగించినట్టు శుక్రవారం కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడిరచాయి. ఇది తొమ్మిది నెలల కనిష్ట స్థాయి కావడం గమనార్హం. సిమెంట్, ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్, బొగ్గు, స్టీల్, రిఫైనరీ తదితర ప్రధాన రంగాలు గతేడాది ఇదే మేలో ఏకంగా 6.9 శాతం వృద్ధిని కనబర్చాయి. ఇంతక్రితం 2024 ఆగస్టులో అత్యల్పంగా మైనస్ 1.5 శాతం వృద్ధి చోటు చేసుకుంది. ఆ తర్వాత భారీ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో వీటి వాటా 40.27 శాతంగా ఉంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శుక్రవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్ రంగాల ఉత్పత్తి భారీగా పడిపోయింది. ఈ ఏడాది మేలో సిమెంట్ రంగం 9.2 శాతం వృద్ధిని కనబర్చింది. స్టీల్ ఉత్పత్తి 6.7 శాతంగా పెరిగింది. బొగ్గు, రిఫైనరీ ఉత్పత్తులు వరుసగా 2.8 శాతం, 1.1 శాతం చొప్పున రాణించాయి. ముడి చమురు ఉత్పత్తి 1.8 శాతానికి మందగించింది. సహజ వాయువు 3.6 శాతానికి తగ్గింది. ఎరువుల ఉత్పత్తి 5.9 శాతానికి, విద్యుత్ 5.8 శాతానికి పరిమితమయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మే కాలంలో కీలక రంగాల ఉత్పత్తి ఏకంగా 0.8 శాతానికి క్షీణించింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 6.9 శాతం రికార్డ్ వృద్ధి చోటు చేసుకుంది. అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు వస్తు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. దీంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ఈ ప్రభావం కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుతున్నాయని తెలుస్తోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పరిశ్రమలు, ఉపాధి మరింత దెబ్బతినె అవకాశాలున్నాయి.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## అబ్బాస్ మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అబ్బాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారి మృతికి నివాళులు అర్పించి జనాజా కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. అబ్బాస్ మృతి కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

అబ్బాస్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాడ ఏది!

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**

పెనుబల్లి, రైతు భరోసా పథకం కింద ఎకరాకు 12 వేలు చొప్పున రైతులకు ఇచ్చారు సరే, భూమి లేని వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు గాయం తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పెనుబల్లి మండల పరిధిలోని పార్థసారధి పురం గ్రామంలో జరిగిన వ్యవసాయ కార్మికుల సమావేశంలో గాయం పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాధం,రాములు,నరసమ్మ పాల్గొన్నారు.



## పలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావు పేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ తాటి వెంకటేశ్వరావు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మందలపల్లి, దమ్మపేట రోడ్డు సాయినాథ్ ఏజెన్సీస్ ఫినోలెక్స్ డ్రిప్ మరియు పీవీసీ పైపులు షాపు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాటి వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి వడ్లగూడెం గ్రామం, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మారేశ్వర రావు మరియు సిబ్బంది,రావు జోగేశ్వర రావు, అడపా లచ్చయ్య దొర,రావు శ్రీధర్,ఈలప్రోలు చిన్ని,తోట సత్యనారాయణ,కాకర్ల బాలు, కూకలకుంట రమేష్,కుకలకుంట మాధవరావు, కూకలకుంట చిట్టియ్య, కూకలకుంట రవి, మోరంపూడి జోగయ్య, మోరంపూడి ప్రసాద్,దొడ్డా రమేష్, కొంగర నరసింహ రావు, కూకలకుంట మహేష్, తంగెళ్ళమూడి ప్రసాద్, బండారుపల్లి ప్రసాద్,రాచూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సృజన సాహితీ సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జయశంకర్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తుపల్లి లోని సృజన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి విద్యార్థులతో కలసి సృజన నిర్వహకులు పుష్పాలతో నివాళి ఘటించారు. ఈ సందర్భంగా సృజన ప్రధాన,ప్రచార కార్యదర్శులు రామకృష్ణ, మధుసూదన రాజులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషిచేసి ప్రజల హృదయాలలో తెలంగాణ జాతిపితగా సుస్థిర స్థానాన్ని పొందారని అన్నారు. కార్యక్రమంలో సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలకు చెస్ బోర్డులు పంపిణీ

**-- పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు మేరెడ్డి రవిప్రకాశ్‌రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాలమూరు ఎన్నారై ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు మేరెడ్డి రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చెస్ బోర్డులు పంపిణీ చేయనున్నట్లు ఫోరం కోఆర్డినేటర్ మల్లెల మాధవరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలకు జులై నుంచి చెస్ బోర్డులు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఫోరం కోఆర్డినేటర్ మల్లెల మాధవరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్ కలిసి విన్నవించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ మండలాల వారీగా పాఠశాలల వివరాలు, విద్యార్థుల సంఖ్యను ఫోరం సభ్యులకు అందించాలని ఏఎంఓ మహానందిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ.. చెస్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని చెస్ బోర్డుల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సీసీ కిరణ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే డిజిల్ ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు**



ఫోటో రైట్ అప్ యోగలో పాల్గొన్న సభ్యులు

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను రైల్వే డిజిల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీజిల్ లోకో షెడ్ డి.ఎం. ఈ అనికేత్ ఖడే హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డి ఎం ఈ అనికేత్ ఖడే మాట్లాడుతూ యోగా భారత దేశ సాంస్కృతిక వారసత్వానికి ఒక గొప్ప వరమని, ప్రతి ఒక్కరూ యోగ అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు. మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరు యోగా ధ్యానం అవశ్యకత ఎంతైనా ఉన్నదని ఆయన తెలిపారు. యోగతో శరీరక దృఢత్వం మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు యోగ సాధనలో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. యోగ ద్వారా మన శరీరంలోని ప్రతి అవయవానికి ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఈ నాగరాజశేఖర్, ఏసీఎం టి రవీంద్రకుమార్, ఈ ఎఫ్ రమేష్ కుమార్, ఎల్ ఎఫ్ రాజశేఖర్ లతోపాటు ఇషా ఫౌండేషన్ యోగ గురువులు డీజిల్ ఇన్స్టిట్యూట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజ్, గంధసిరి శంకర్, రాముల సదానందం, భాస్కర్ రెడ్డి, అక్బర్ పాషా, అంతోని స్వామి నరసయ్య ఇనిస్ట్యూట్ బాయ్స్, డీజిల్ లోకో షెడ్ సూపర్వైజర్ ఉద్యోగులతో పాటు లోకో పైలట్, రిటైర్ ఎంప్లాయిస్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

- రైల్వే కోర్టులో హాజరు పరిచిన పోలీసులు
- షరతులతో కూడిన బెయిల్ మంజూరు

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు**



రైల్వే కోర్ట్ సమీపంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి

క్వారీ యజమానిని బెదిరించాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి కాజీపేటలోని రైల్వే కోర్టులో శనివారం హాజరుపరచగా షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. కౌశిక్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో కోర్టు పరిసర ప్రాంతాలలో భారీగా చేరుకున్న బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బెయిల్ పై విడుదలైన సందర్భంగా కోర్టు పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని తనపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపాలని చూసిన చివరికి న్యాయమే గెలిచిందని ఆయన తెలిపారు. తమ బెయిలు గాను పూర్తిస్థాయిలో సహకరించిన టిఆర్ఎస్ లీగల్ టీంకు ఆయన చేతులు జోడించి నమస్కారం చేస్తున్నానన్నారు. తనతోపాటు అండగా ఉన్న మంత్రి, ఎమ్మెల్యేలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయ పడేది లేదని ఆయన తెలిపారు. మీరు పెట్టే కేసులకు ఏకే 47 అవుతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేస్తున్న బండారాని హైదరాబాదులో ప్రెస్ మీట్ పెట్టి మొత్తం బయటపెడతానన్నారు. నాయకులు చేస్తున్నది ప్రతి ఒక స్కాం బయట పెడతానని ఆయన వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ చైర్మన్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కుట్రపూరితంగా కేసు నమోదు చేసిన కోర్టులో నిలవలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా కౌశిక్ రెడ్డిని జైలుకు పంపాలని చూశారన్నారు. కౌశిక్ రెడ్డిని రిమాండ్ పంపుతున్నారని సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమయ్యాయని ఆయన అన్నారు. మూడున్నర గంటల పాటు వాదనలు విన్న కోర్టు అనంతరం బెయిల్ మంజూరు కావడం జరిగిందని ఆయన వివరించారు. ఎన్ని అక్రమ కేసులు టీం ద్వారా ఎదుర్కొంటామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ చేసే అక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. తెలంగాణలో వచ్చేది టిఆర్ఎస్ పాలనని తెలిపారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తప్పులను ఎండగడుతున్నాడని కౌశిక్ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టి బెయిల్ రాకుండా చేయాలని సెక్షన్లను కూడా మార్చారని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది కొద్ది రోజులే నని పోలీసులపై ప్రభుత్వం ఒత్తిడి ఉన్నదన్నారు గొప్పగా వాదించిన మా లీగల్ ఆయన టీంకు కృతజ్ఞతలు తెలిపారు



# సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**హన్మకొండలో రాష్ట్ర మహాసభల కరపత్ర ఆవిష్కరణ**

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

జూన్ 26న నిర్వహించనున్న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు భూక్య సిద్దు నాయక్ (సమ్మలాల్) మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన 78 ఏళ్ళు గడిచినా రాజ్యాంగం కల్పించిన హక్కులు గిరిజనులకు పూర్తిగా అందలేదన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సాంఘికంగా వెనుకబడిన గిరిజనులు ఇప్పటికీ వివక్షకు గురవుతున్నారని తెలిపారు.

తండాలను గుర్తించినా అభివృద్ధి కార్యాచరణలు చేపట్టలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న తండాలను మేజర్ గ్రామ పంచాయతీలుగా గుర్తించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గిరిజనుల పట్ల న్యాయం చేయాల్సిన అవసరం ఉందని కోరారు. రాష్ట్ర మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాల రూపరేఖను ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోతు తిరుపతి నాయక్, జిల్లా కార్యదర్శి అంగోతు సుధాకర్ నాయక్, లావుడియా రాజు నాయక్, బానోతు వెంకన్న నాయక్, అజ్మీర వెంకట్, బానోత్ భాస్కర్ నాయక్, రామ్ కుమార్ నాయక్, వాంకిటో హనుమంతు నాయక్, ఇతర దేశాల నుండి వచ్చిన జర్నలిస్టులు కూడా పాల్గొన్నారు.



# విశ్వశాంతి లో విద్యార్థులకు యోగా పట్ల అవగాహన

*** యోగా! ఓ తరగతి గని.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గత 25 సంవత్సరాలుగా సత్తుపల్లిలో ఉచిత యోగ శిక్షణ అందజేస్తున్న రాజరత్నాచారి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో యోగ ఆసనాలు , నమస్కారాలు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.శరీరము, మనసు,ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు.

బెంగళూరులో యోగా శిక్షణ పూర్తి చేసి హైదరాబాదులో వైద్యురాలిగా పనిచేస్తున్న విశ్వశాంతి పూర్వ విద్యార్థిని డాక్టర్ బత్రా భవాని మాట్లాడుతూ,ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది.చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు.యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు, దానికి వయసుతో సంబంధం లేదు, మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు.

అనంతరం రాజరత్నాచారి, భవానీలను విశ్వశాంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం-22- జూన్ 2025



# జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి



ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి మారుపేరు, సామాజిక న్యాయానికి నిలువెత్తు సాక్ష్యం, విద్యారంగంలో మార్గదర్శి అయిన ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని సమాజ సేవకే అంకితం చేసి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన ఎంతో కృషి చేశారని వారి సేవలను ఈ సందర్భంగా నామ స్మరించుకున్నారు. ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించి, నాడు కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ, అచంచల సంకల్పంతో ఉద్యమాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము అని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతాలతో ప్రాణం పోసిన జయశంకర్ ఉద్యమ నాయకుడిగా మాత్రమే కాకుండా, ఆచార్యుడిగా, ఆలోచనాత్మక నేతగా, సంఘ సేవాకుడిగా ప్రజల మనసులో నిలిచిపోయారని అని ఆయన కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలని బహుజన వర్గాల అభ్యుదయానికి, తెలంగాణ ఆత్మగౌరవానికి ఆయన స్ఫూర్తి అంటూ నామ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో శాంతియుతంగా, ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా ఆయన పోరాటం చేశారని గుర్తుచేశారు.

# మృతురాలు దళిత మహిళ రేణుక కుటుంభానికి పరామర్శ..

**నిరుపేద దళిత కుటుంబంలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం**
**-- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన దారుణ హత్యకు గురైన రేణుక కుటుంబాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. శనివారం గట్ల ఖానాపూర్ లోని రేణుక ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పరామర్శించారు.వ్యక్తిగత ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వపరంగా అందే సహాయం కోసం కృషి చేస్తానని బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన ఇంటినికి. రేణుకమ్మ ఇటీవల హత్యగావింపబడ్డది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామానికి చేరుకొని దళిత నిరుపేద కుటుంబంలో సంఘటన జరగడం దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. కూతుర్లు,కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేశారు. ఘటనకు సంబంధించి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి డి.ఎస్.పి కి ఫోన్ చేసి ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు.కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చి ప్రభుత్వపరంగా రావలసిన పక్కాగృహం,నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ధైర్యం కోల్పోకుండా పిల్లలను చదివించాలని నా సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్,కోమటి.శ్రీను,హనుమంతు,శివరాములు,వడ్ల. గోవిందు,చిన్న కృష్ణ ఉన్నారు.



# హత్యకు గురైన దళిత మహిళ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామానికి చెందిన రేణుక అనే మహిళ దారుణ హత్యకు గురైన ఘటన తెలిసిందే. శనివారం రేణుక కుటుంబ సభ్యులను ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీ ,ఎస్టీ మానిటరింగ్ సభ్యులు మాట్లాడుతూ.. కాలం ఎంతో అభివృద్ధి చెందుతున్న దళితులపై ఇంకా దాడులు జరగడం దుర్మార్గమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బాధిత కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో రేణుక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వారి కుటుంబ సభ్యులకు జీవనోపాధి కోసం ఉద్యోగం కల్పించాలని, వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం తరఫున అందే సహాయ సహకారాలు త్వరగా కుటుంబానికి అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ముందుగా బాధిత కుటుంబ సభ్యులను కలిసి హత్యకు దారి తీసిన వివరాలను తెలుసుకున్నారు. పూర్తి వివరాలను సేకరించి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, వనపర్తి ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గార్లకు నివేదిక అందించి వారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నిందితుడు చాకలి కురుమూర్తి ని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు పోలీస్ యంత్రాంగాన్ని కోరుతామన్నారు. రేణుక హత్య కేసును చేదించి నిందితుని తక్షణమే పట్టుకొని రిమాండ్ తరలించిన పోలీస్ బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ నూతన కమిటీ సభ్యులు ఎడవల్లి వీరప్ప, ధారపోగు వెంకటేష్,మదారి భోజరాజు, మాజీ కమిటీ సభ్యులు కోళ్ల వెంకటేష్, గంధం నాగరాజు ,పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, శివశంకర్ బుచ్చన్న, హనుమంతు, రాములు, నారాయణ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దశాబ్దకాలం భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)



మూడు దశల్లో దాదాపు 10లక్షలకు పైగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయన్నారు. ఏప్రిల్ 14న భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం జరిగిందని ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో నూతన శకం ప్రారంభమైందన్నారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకురావడం జరిగిందని మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు ,తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46వేల దరఖాస్తులు రాగా సాదాబైనామాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపడం జరిగిందన్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించామని ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షల దరఖాస్తులు వచ్చాయని మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను ఇవ్వడం జరిగిందని ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేయడం జరిగిందన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు సూచించారు.

# ఎయిర్ ఇండియాను వెంటాడుతున్న ప్రమాదాలు..



గత కొన్ని రోజులుగా ఎయిర్ ఇండియా విమానాలు వరుస ప్రమాదాలను చవి చూస్తున్నాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానం AI 2470 ఒక పక్షితో ఢీకొట్టింది. దీంతో విమానాన్ని పూణేలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఆ తర్వాత ఈ విషయం బయటపడిరది. ఇందుకు సంబంధించి, జూన్ 20న పూణే నుండి ఢల్లీకి ఎగురుతున్న ఎఐ 2470 విమానం పక్షి ఢీకొనడం వల్ల రద్దు చేయడం జరిగిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌కమింగ్ విమానం పూణేలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇది బయటపడిరది. దర్యాప్తు కోసం విమానాన్ని నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణీకులను ఢల్లీకి తీసుకెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మరోవైపు తనిఖీల నేపథ్యంలో ఎయిర్ ఇండియా జూన్ 21 మరియు జూలై 15 మధ్య 16 అంతర్జాతీయ విమాన మార్గాల్లో విమానాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ సమయంలో, 3 విదేశీ మార్గాల్లో విమానాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ లక్ష్యం ప్రోగ్రామ్ స్థిరత్వాన్ని పునరుద్ధరించడమేనని ఎయిర్‌లైన్ తెలిపింది. అలాగే, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించాలని నిర్ణయించింది. శుక్రవారం నాడు ఎయిర్ ఇండియా 8 విమానాలను రద్దు చేసింది. వీటిలో 4 అంతర్జాతీయ, 4 దేశీయ విమానాలు ఉన్నాయి. నిర్వహణ, కార్యాచరణ కారణాల వల్ల విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్ పేర్కొంది. ఈ విషయంలో అధికారిక ప్రకటనలో ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంది. వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణీకులకు రద్దు, పూర్తి వాపసు లేదా రీషెడ్యూల్ సౌకర్యం కల్పించారు. గతంలో, వైడ్‌బాడీ విమానాలతో నడిచే విమానాలను తాత్కాలికంగా 15 శాతం తగ్గిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. ఈ తగ్గింపు జూలై 21 నుండి 15 వరకు కొనసాగుతుంది. ఢల్లీనైరోబి, అమృత్‌సర్‌లండన్ (గాట్విక్), గోవా (మోపా)లండన్ (గాట్విక్) సర్వీసులు జూలై 15 వరకు నిలిపివేయడం జరిగింది. ఉత్తర అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, తూర్పు ప్రాంతాల నగరాలను అనుసంధానించే 16 అంతర్జాతీయ మార్గాల్లో విమానాలు తగ్గించింది.



# అబ్బురపరిచేలా ఎన్ఐఎటి శిక్షణ పొందిన విద్యార్థుల ప్రతిభ

ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి ఫస్ట్ ఇయర్ విద్యార్థుల బృందం, జాతీయ స్థాయిలో జరిగిన 'ది మ్యాట్రిక్స్ ప్రోటోకాల్' ఎఐ హ్యాకథాన్ ఫైనల్ రౌండ్ కి ఎంపికైన టాప్-10 టీమ్స్ లో ఒకటిగా నిలిచింది. ఈ 48 గంటల ఫిన్టెక్ ఇన్నోవేషన్ స్ప్రింట్ ను భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్న పియర్-టు-పియర్ లెండిరగ్ ప్లాట్ఫారమ్ లెన్డెన్బ్ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో జూన్ 13. నుంచి 15 వరకు ముంబయిలో నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా పాల్గొన్నవారు, నిత్య ఆదాయం లేని వ్యక్తులకోసం ఏఐ ఆధారిత క్రెడిట్ స్కోరింగ్ మోడల్స్ రూపొందించాల్సిన ఛాలెంజ్ ఎదురుకున్నారు. ఇది ప్రస్తుత ఫిన్టెక్ రంగంలో ఒక పెద్ద సమస్యగా పరిగణించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్కు భారతదేశం నలుమూలల నుంచే కాదు, ఆస్ట్రేలియా, బ్రెజిల్, జర్మనీ, నేపాల్, పెరూ, సౌదీ అరేబియా లాంటి దేశాల నుంచి కలిపి మొత్తం 1,800 మందికి పైగా పాల్గొన్నారు. ఆన్లైన్ రౌండ్ చాలా కఠినంగా ఉండటంతో, చివరికి టాప్ 150 సమస్య పరిష్కర్తలకు ముంబయిలో జరిగే ఆఫ్లైన్ ఫైనల్స్కు ఎంపిక చేశారు. వీరిలో ఐఐటీలు, ఎన్ ఐటీ లు, ఐఐఎంలు, ఐఎస్ ఐ లాంటి అగ్ర విద్యాసంస్థల విద్యార్థులతో పాటు, కాగ్నిజెంట్, మోర్గాన్ స్టాన్లీ, మహీంద్రా, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, ఈఎక్సెల్, వొడాఫోన్ ఐడియా, ఒరాకిల్, జేపీ మోర్గాన్ చేస్, ఎంఎల్ ఎక్స్పర్ట్స్ ఏఐ, లాంటి దిగ్గజ సంస్థల టెక్నాలజీ నిపుణులు కూడా ఉన్నారు. ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి విద్యార్థులు జాతీయ ఫిన్టెక్ హ్యాకథాన్లో తొలిసారిగా పాల్గొన్నారు. కానీ ఆ మొదటిప్రయత్నమే గొప్ప విజయాన్ని అందించింది. అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్, ఫ్రీలాన్స్డ్ వలపర్లు, స్టార్టప్ ఫౌండర్ల తో పోటీపడి టాప్-10లో చోటు దక్కించుకున్నారు. ఎన్ఐఎటి ఫ్యాకల్టీ, అలుమ్నీ మెంటర్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్థిరమైన ఆదాయం లేని వ్యక్తుల కోసం వారి ఆదాయాన్ని అంచనా వేసే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మోడల్ తయారు చేశారు. ఇది వారికి రీపేమెంట్ క్రెడిట్ స్కోర్ను జెనరేట్ చేస్తుంది. ఈ సిస్టమ్ ఆధారంగా బ్యాంకులు, సంస్థలు త్వరగా నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. "జాతీయ హ్యాకథాన్లో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లకు అసలు అవకాశం ఉంటుందా? అనేదే మాకు మొదట్లో సందేహంగా అనిపించింది. కానీ ఫైనల్ డెమో జరిగే సమయానికి ఇండస్ట్రీ మెంటర్లు మా కోడ్ అడగడం మాకు చాలా చూడాలని కాన్ఫిడెన్స్ ఇచ్చింది," అంటున్నారు ఫస్ట్ ఇయర్ విద్యార్థి వేగా దర్శి.

# ఇక ఇలా చేయకుంటే సిమ్‌కార్డు పొందలేరు..!

భారత ప్రభుత్వం ఇటీవల ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మొబైల్ నంబర్లు, వ్యాపార కాల్‌లకు కెవైసి ని తప్పనిసరి చేసింది. టెలికాం రంగంలో పారదర్శకత, భద్రత, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ప్రకారం, ఇప్పుడు ప్రీపెయిడ్ లేదా పోస్ట్ పెయిడ్ అయినా అన్ని మొబైల్ నంబర్‌లకు కెవైసి ప్రక్రియ తప్పనిసరి అవుతుంది. గతంలో ప్రీపెయిడ్ వినియోగదారులకు కేవైసీ సౌలభ్యం ఉండేది. ఇక్కడ వారు పూర్తి కేవైసీ లేకుండా కూడా సిమ్ కార్డులను పొందవచ్చు. కానీ ఇప్పుడు అలా కుదరదు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, వినియోగదారులు వారి గుర్తింపు, చిరునామా రుజువుతో కేవైసీని పూర్తి చేయాలి.



ఈ ప్రక్రియను ఆఫ్‌లైన్‌లో (టెలికాం స్టోర్లలో) లేదా ఆన్‌లైన్‌లో (టెలికాం కంపెనీల వెబ్‌సైట్‌లు లేదా యాప్‌ల ద్వారా) పూర్తి చేయవచ్చు. భద్రత, పారదర్శకతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ లేకుంటే ఉగ్రవాద నిధులు, మనీ లాండరింగ్, మోసం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అణిచివేస్తుంది. దీనితో పాటు, అన్ని మొబైల్ నంబర్లు నమోదిత వినియోగదారులకు అనుసంధానించబడి ఉన్నాయని నిర్ధారిస్తుంది. దీనివల్ల అత్యవసర సేవలు, ప్రభుత్వ పథకాలను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. కొత్త విధానం వల్ల అతిపెద్ద ప్రభావం ప్రీపెయిడ్ వినియోగదారులపై ఉంటుంది. వారు ఇకపై కేవైసీ లేకుండా సిమ్ కార్డులను పొందలేరు. ఈ ప్రక్రియ కొంచెం తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. కానీ దీర్ఘకాలంలో ఇది భద్రత, నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికే కెవైసి పూర్తి చేసిన పోస్ట్ పెయిడ్ వినియోగదారులకు ఇబ్బంది ఉండదు. అయితే, వారు ఎప్పటికప్పుడు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. కెవైసి ఎలా చేయాలి? కేవైసీని పూర్తి చేయడానికి సిమ్ కార్డు దారులు గుర్తింపు రుజువు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటరు ఐడి వంటివి) అందించాల్సి ఉంటుంది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# పంత్ శతకం పటిష్టం..



అండర్సన్‌తెందుల్కర్ ట్రోఫీలో తొలి టెస్టును తొలి ఘనంగా ఆరంభించిన టీమ్‌ఇండియా.. రెండో రోజు పట్టు విడిచింది. తొలి ఇన్నింగ్స్‌లో 550600 స్కోరు చేసేలా కనిపించిన భారత్.. 471 పరుగులకే ఆలౌటైంది. శనివారం రిషబ్ పంత్ (134; 178 బంతుల్లో 12×4, 6×6) అద్భుత శతకంతో భారీ స్కోరుకు బాటలు పరిచినా.. మిగతా బ్యాటర్ల వైఫల్యంతో భారత్ అనుకున్న దాని కంటే తక్కువ స్కోరే చేసింది. ఆలస్యంగా అయినా ఇంగ్లాండ్ పేసర్ జోష్ టంగ్ (4/86) అదరగొట్టాడు. స్టోక్స్ (4/66) రెండో రోజు మరో రెండు కీలక వికెట్లు తీశాడు. తొలి రోజు సెంచరీ చేసిన శుభ్‌మన్ గిల్ 147 పరుగుల వద్ద వెనుదిరిగాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లిష్ జట్టు.. ఆట చివరికి 209/3తో నిలిచింది. జాక్ క్రాలీ (4) ఆరంభంలోనే వెనుదిరిగినా.. ఓలీ పోప్ (100 బ్యాటింగ్; 131 బంతుల్లో 13×4), బెన్ డకెట్ (62; 94 బంతుల్లో 9×4) కీలక భాగస్వామ్యంతో జట్టును మెరుగైన స్థితికి చేర్చారు. భారత బౌలర్లలో బుమ్రా (3/48) రాణించాడు. ఆట చివరికి పోప్‌కు తోడుగా హ్యారీ బ్రూక్ (0) క్రీజులో ఉన్నాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ 262 పరుగులు వెనుకబడి ఉంది.

ఆరంభం అదిరినా..: బ్యాటింగ్‌లో గొప్ప స్థితి నుంచి అనూహ్యంగా కుప్పకూలిన భారత్‌కు బౌలింగ్‌లో శుభారంభం దక్కింది. ఓపెనర్ జాక్ క్రాలీని తొలి ఓవర్లోనే స్లిప్ క్యాచ్‌తో ఔట్ చేసిన బుమ్రా.. జట్టులో ఉత్సాహం నింపాడు. బుమ్రా బుల్లెట్ బంతుల్ని, వాటిని ఆడలేక డకెట్, పోప్‌ల తడబాటు చూస్తే.. తర్వాత కూడా వికెట్ల పతనం కొనసాగుతుందనే అనిపించింది. అందుకు తగ్గట్లే అతను అవకాశాలు సృష్టించాడు కూడా. కానీ 15 పరుగుల వద్ద డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను జడేజా వదిలేయడం ఇంగ్లాండ్‌కు బాగా కలిసొచ్చింది. తర్వాత డకెట్ చెలరేగి ఆడాడు. పోప్ తడబడుతూనే స్కోరు పెంచుతూ పోయాడు. క్రమంగా ఇద్దరిపై ఒత్తిడి ఎగిరిపోయింది. బుమ్రా మినహా బౌలర్లు అంత ప్రభావవంతంగా కనిపించలేదు. సిరాజ్ కొంచెం పర్వాలేదు కానీ.. ప్రసిద్ధ్, శార్దూల్, జడేజా ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. శతక భాగస్వామ్యం తర్వాత డకెట్.. బుమ్రా బౌలింగ్‌లో బౌల్డయ్యాడు. ఆపై రూట్‌తో కలిసి పోప్ మరో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలోనే అతను శతకం పూర్తి చేశాడు. 206/2తో ఇంగ్లాండ్ పటిష్ట స్థితికి చేరుకుంది. మరో వికెట్ లేకుండానే ఆ జట్టు రోజు ముగించేలా కనిపించగా.. బుమ్రా ఆఖర్లో రూట్ (28)ను ఔట్ చేసి భారత్‌కు కాస్త ఉపశమనాన్నిచ్చాడు. రెండో రోజు చివరి ఓవర్లో బుమ్రా మరో వికెట్ కూడా తీశాడు. బ్రూక్‌ను డకౌట్ చేశాడు. కానీ అది నోబాల్ కావడంతో ఇంగ్లాండ్ ఊపిరి పీల్చుకుంది.

ఎంతో అనుకుంటే..: తొలి రోజు 359/3తో సిరీస్‌ను గొప్పగా ఆరంభించి, రెండో రోజు కూడా ఉదయం ఆధిపత్యం చలాయించిన భారత్.. 471 పరుగులకు ఇన్నింగ్స్‌ను ముగించడం అనూహ్యం. 127 పరుగులతో బ్యాటింగ్ కొనసాగించిన శుభ్‌మన్ ఓవైపు ఆచితూచి ఆడుతుంటే.. మరో ఎండ్‌లో రిషబ్ పంత్ (ఓవర్ నైట్ 65) చెలరేగి ఆడాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. పంత్ తనదైన శైలిలో కిందికి పడుతూ ప్యాడిల్ స్వీప్‌తో అలవోకగా బౌండరీలు రాబట్టాడు. క్రీజు వదిలి భారీ సిక్సర్లూ బాదాడు. చూస్తుండగానే అతడి శతకం (146 బంతుల్లో) పూర్తయింది. దీంతో పాటే నాలుగో వికెట్ భాగస్వామ్యం 200 పరుగులు దాటింది. శుభ్‌మన్ 150 మైలురాయికి చేరువ కాగా.. భారత్ 430/3తో తిరుగులేని స్థితిలో నిలిచింది. కానీ ఈ దశలో శుభ్‌మన్‌ను బషీర్ ఔట్ చేయడంతో ఇంగ్లాండ్ పోటీలోకి వచ్చింది. ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. నాలుగో బంతికే స్టోక్స్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఈ దశలో పంత్ దూకుడుగా ఆడుతూ స్కోరు పెంచే ప్రయత్నం చేశాడు. కానీ 17 ఓవర్లు వేసినా వికెట్ తీయలేకపోయిన పేసర్ జోష్ టంగ్.. పంత్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకుని ఆటను మలుపు తిప్పాడు. ఇంకో అయిదు ఓవర్లకే భారత ఇన్నింగ్స్ ముగిసిపోయింది. శార్దూల్ (1), బుమ్రా (0), జడేజా (11), ప్రసిద్ధ్ (1) పెవిలియన్‌కు క్యూ కట్టేశారు.

**తొలి రోజు సుదర్శన్.. రెండో రోజు కరుణ్**

కోహ్లి, రోహిత్ రిటైర్మెంట్‌తో అనుకోకుండా ఇంగ్లాండ్ పర్యటనలో ఆడే అవకాశం అందుకున్నారు సాయి సుదర్శన్, కరుణ్ నాయర్. లేకుంటే వీరికి ఛాన్స్ దక్కేది కాదేమో! సుదర్శన్ భారత టెస్టు జట్టులోకి రావడం ఇదే తొలిసారి కాగా.. కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత పిలుపు అందుకున్నాడు. ఈ ఇద్దరికీ తొలి టెస్టుకు తుది జట్టులోనూ చోటు లభించింది. కానీ తొలి ఇన్నింగ్స్‌లో ఇద్దరూ అవకాశాలను వృథా చేసుకున్నారు. చెరో నాలుగు బంతులాడి డకౌటయ్యారు. తొలి రోజు లెగ్ సైడ్ బంతిని అనవసరంగా వెంటాడి వికెట్ కీపర్‌కు దొరికిపోయాడు సుదర్శన్. రెండో రోజు కరుణ్.. ఆఫ్ సైడ్ దూరంగా వెళ్తున్న బంతికి కవర్స్‌లో షాట్ ఆడబోయి ఓలీ పోప్ పట్టిన అద్భుత క్యాచ్‌కు వెనుదిరిగాడు. ఆచితూచి ఆడాల్సిన స్థితిలో అనవసర షాట్లు ఆడి ఇద్దరూ ఔటయ్యారు. మరి రెండో ఇన్నింగ్స్‌లో అయినా సుదర్శన్, కరుణ్ తమదైన ముద్ర వేస్తారేమో చూడాలి.

# లంక పై బంగ్లాదేశ్ పైచేయి




శ్రీలంకతో గాలె వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో బంగ్లాదేశ్ టీమ్ మెరుగైన స్థితిలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య లంక జట్టును ఆశించిన స్కోరు కంటే తక్కువకే పరిమితం చేయడంలో బంగ్లాదేశ్ బ్యాటర్లు సఫలమయ్యారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ చేపట్టిన బంగ్లాదేశ్ శుక్రవారం నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 57 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి పటిష్ట స్థితిలో నిలిచింది. బంగ్లాకు ఇప్పటి వరకు 187 పరుగుల ఆధిక్యం లభించింది. ఓపెనర్ షద్మన్ ఇస్లామ్, కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో అర్ధ సెంచరీలు చేసి బంగ్లాను ఆదుకున్నారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన షద్మన్ ఇస్లామ్ 126 బంతుల్లో ఏడు బండరీలతో 76 పరుగులు చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ అనముల్ హక్ (4), వన్‌డౌన్‌లో వచ్చిన మోమినుల్ హక్ (14) నిరాశ పరిచారు. అయితే శాంటో అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన శాంటో ఆట ముగిసే సమయానికి 113 బంతుల్లో ఆరు ఫోర్లతో 56 పరుగులు చేసి క్రీజులో నిలిచాడు. అతనికి సీనియర్ బ్యాటర్ ముష్ఫికుర్ రహీం (22) నాటౌట్ అతనికి సహకారం అందిస్తున్నాడు. అంతకుముందు లంక తొలి ఇన్నింగ్స్‌లో 131.2 ఓవర్లలో 485 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ పాథుమ్ నిసాంకా (187), చండీమల్ (54), మాథ్యూస్ (39), కమిందు మెండిస్ (87), రత్నాయకే (39) పరుగులు సాధించారు. బంగ్లా బౌలర్లలో నయీం హసన్ ఐదు, హసన్ మహమూద్ మూడు వికెట్లు పడగొట్టారు. కాగా, బంగ్లాదేశ్ మొదటి ఇన్నింగ్స్‌లో 495 పరుగులు చేసింది. కెప్టెన్ శాంటో (148), రహీం (163), వికెట్ కీపర్ లిటన్ దాస్ (90) పరుగులు చేసి జట్టును ఆదుకున్నారు.

# తొలి టెస్ట్ మ్యాచ్‌లో జైస్వాల్ అర్ధశతకం



భారత్, ఇంగ్లండ్ మధ్య హెడ్డింగ్లే వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్లు ఆచితూచి బ్యాటింగ్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కి దిగిన భారత్‌కు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్, కెఎల్ రాహుల్‌లు మంచి ఆరంభాన్ని అందించారు. ఇంగ్లండ్ బౌలర్లను ధీటుగా ఎదురుకుంటూ.. తొలి వికెట్‌కి 91 పరుగుల భాగస్వామ్యాన్ని జోడిరచారు. అయితే 42 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద కార్సే బౌలింగ్‌లో రూట్‌కి క్యాచ్ ఇచ్చి రాహుల్ ఔట్ అయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి వచ్చి సాయి సుదర్శన్ ఆరంగేట్ర మ్యాచ్‌లోనే డకౌట్ అయ్యాడు. దీంతో భోజన విరామ సమయానికి భారత్ 2 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. ఆ తర్వాత రెండో సెషన్ ఆరంభం కాగానే.. బ్యాటింగ్‌కి వచ్చిన కెప్టెన్ శుభ్‌మాన్ గిల్‌తో కలిసి.. జైస్వాల్ (%ంంష్ట్రaంషఅ జీaఅంషaశ్రీ%) నిలకడగా బ్యాటింగ్ చేస్తూ వచ్చాడు. ఈ క్రమంలో 96 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ప్రస్తుతం 39 ఓవర్లు ముగిసే సరికి భారత్ రెండు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. క్రీజ్‌లో జైస్వాల్ (67), శుభ్‌మాన్ గిల్ (40) ఉన్నారు. ఇంగ్లండ్ బౌలింగ్‌లో కార్సే, స్టోక్స్ తలో వికెట్ తీశారు.

# శేఖర్ కమ్ములకు మాత్రమే ఇది సాధ్యం



ధనుష్, రష్మిక మందన్న జంట అంటే ఏ దర్శకుడైనా కనీసం ఒక లవ్ సాంగ్ లేదా డ్యూయెట్ పెడతాడు. ఇద్దరి మధ్య మంచి ప్రేమ సన్నివేశాలు రాసుకుంటాడు. కానీ కుబేరలో అవేవి కనిపించవు. పైగా ధనుష్ మీద చీటికీ మాటికీ కయ్యమని తిట్టే రష్మికనే ఎక్కువగా చూస్తాం. వీళ్లిద్దరి కాంబోకు తోడుగా నాగార్జున లాంటి వర్సటైల్ సీనియర్ స్టార్ దొరికితే ఎలివేషన్లు ఓ రేంజ్ లో పడాలి. కానీ కుబేరలో ఆయన అతి మాములుగా కనిపిస్తాడు. ఒక గన్ ఫైర్ ఎపిసోడ్ తప్ప ఎక్కడా పోరాటాలు చేయడు. ఒక మధ్య తరగతి వ్యక్తిగా కుటుంబం కోసం స్వంత సిద్ధాంతాలను వదిలి రాజీ పడతాడు. నాగ్ లాంటి హీరోతో ఇవి చాలా రిస్క్. కానీ ఇవన్నీ బ్యాలన్స్ చేయడంలో శేఖర్ కమ్ముల గొప్ప విజయం సాధించాడు. కమర్షియల్ ఎలిమెంట్స్ లేకుండా ఒక సీరియస్ క్రైమ్ కి సందేశం జోడిరచి మాస్ మసాలా లేకుండా థియేటర్లను జనాలతో నింపడం ఆయనకు మాత్రమే తెలిసిన విద్య. శంకర్ దాదా ఎంబిబిఎస్ ఆడుతున్న టైంలోనే ఆనంద్ రిలీజ్ చేసి హిట్టు కొట్టడం నుంచే తన క్యాలిబర్ రుజువు చేసుకున్న శేఖర్ కమ్ముల పాతిక సంవత్సరాల తర్వాత కూడా తన బ్రాండ్ ని అలాగే కాపాడుకుంటూ వస్తున్నారు. మూస జోలికి ఏనాడూ వెళ్లకుండా ఎంత ఆలస్యమైనా సరే తాను నమ్మిన కథలనే ప్రేక్షకులకు చెబుతూ మెప్పిస్తూ వచ్చారు. ఇప్పుడు కుబేర రూపంలో శేఖర్ కమ్ముల తనలో మరో కోణాన్ని ఆవిష్కరించారు. నటీనటులు ఛాలెంజ్ గా ఫీలయ్యే సన్నివేశాలు రాసుకోవడం ద్వారా వాళ్ళకు ప్రేక్షకుల గౌరవాన్ని మరింత పెరిగేలా చేస్తున్నారు. ధనుష్ ఇంతకన్నా గొప్పగా గతంలో వేరే సినిమాల్లో నటించినప్పటికీ కుబేర అంత సెన్సిబుల్ గా ఆయా డైరెక్టర్లు చూపించలేకపోయారు.



# విభిన్నమైన ప్రేమ కథ



మధురం' అనే లఘు చిత్రంతో మంచి పేరు సంపాదించిన ఫణీంద్ర నర్సెట్టి తర్వాత 'మను'తో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు '8 వసంతాలు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు ఫణీంద్ర. శుక్రవారం ఈ చిత్రం థియేటర్లలో విడుదలైంది. కథ: శుద్ధి అయోధ్య (అనంతిక) తన తండ్రి చనిపోయిన బాధలో ఉండగా, ఆ బాధ నుంచి బయటపడటం కోసం రచయిత్రిగా మారుతుంది. ఇండియాలో ఉన్న ఆస్తులు అమ్మడం కోసం తండ్రితో పాటు ఊటీ వచ్చిన వరుణ్ (హను రెడ్డి) శుద్ధితో ప్రేమలో పడతాడు. చివరికి శుద్ధి కూడా అతన్ని ఇష్టపడుతుంది. అప్పటి వరకు తన ప్రపంచంలో తాను బతుకుతున్న శుద్ధిని ప్రేమలోకి దించుతాడు. చివరకు వరుణ్ తన స్వార్థాన్ని చూసుకుని శుద్ధిని నడి రోడ్డున వదిలేసి వెళ్తాడు. స్వాభిమానం, ఆత్మ గౌరవం ఉన్న శుద్ధి ఏం చేస్తుంది? శుద్ధి జీవితంలో సంజయ్ (రవి దుగ్గిరాల) పాత్ర ఏంటి? అయితే సంజయ్ మీద ఉన్నప్రేమను బయటపెట్టకుండా, శుద్ధి మరో యువకుడితో పెళ్లికి ఎందుకు సిద్ధమవుతుంది ?, ఇంతకీ సంజయ్, శుద్ధి ఒకటయ్యారా ? లేదా ? అనేది మిగిలిన కథ. కథనం, విశ్లేషణ: 8 వసంతాలు అంటూ సాగిన ఈ సిని మా ఫీల్‌గుడ్ లైఫ్ జర్నీలో డైలాగ్స్, కొన్ని ప్రేమ సన్నివేశాలు, అలాగే పాత్రల ఎమోషన్స్ చాలా బాగున్నాయి. ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి దూరం అయితే.. ఆ ప్రేమిస్తున్న వ్యక్తి మానసిక పరిస్థితి ఎలా ఉంటుంది? తన ప్రేమతో తన ప్రేయసి ప్రేమను దక్కించుకోవడానికి సంజయ్ పాత్ర చేసిన ప్రయత్నాలు ఏమిటి.. ఈ మధ్యలో ప్రేమికుల మధ్య ఎమోషన్స్, కొన్ని ఫీల్‌గుడ్ సీన్స్, డైలాగ్స్.. ఇవ్వన్నీ ఈ సినిమాకి ప్లస్ అయ్యాయి. హీరోయిన్‌గా నటించిన అనంతిక సనీల్‌కుమార్ నటన సినిమాకి ప్లస్ అయింది. ప్రధానంగా సెకండ్ హాఫ్‌లో ఆమె నటించిన విధానం అద్భుతంగా ఉంది. హను రెడ్డి తన పాత్రకి పూర్తి న్యాయం చేశారు.

## రావిపూడి స్పీడుని పాఠంగా చదవాల్సిందే



మెగా 157ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తీరు చూసి ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసి మూడో దానికి రంగం సిద్ధం చేస్తున్న ఈ మెట్రో స్పీడ్ డైరెక్టర్ అనుకున్న దానికన్నా చాలా ముందుగా గు ర, క్యాథరిన్ త్రెస్సా, బుల్లిరాజు తదితరుల మీద కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసిన రావిపూడి అసలైన భాగం కోసం రంగం సి క్వాలిటీ తగ్గకుండా, వేగం మిస్ కాకుండా మైంటైన్ చేస్తున్న స్థిరత్వం ఖచ్చితంగా ఒక పాఠం లాంటిది. ప్యాన్ ఇండియా ట్రాప్ లో పడి సంవత్సరాల తరబడి విలువైన కాలాన్ని వృథా చేస్తున్న కొత్త దర్శకులు తన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. 2023లో ఒక చిన్న సినిమాతో తొంభై కోట్ల గ్రాసర్ ఖాతాలో వేసుకున్న డెబ్యూ డైరెక్టర్ ఇప్పటిదాకా ఇంకో మూవీ మొదలుపెట్టలేదు. హిందీ రీమేక్ అంటూ టైం వేస్ట్ చేసుకున్నాడు. అంతకు ముందు కరోనా టైంలో జాతీయ అవార్డు సాధించిన కల్ట్ మూవీ తీసిన ఇంకో కుర్ర దర్శకుడు పద్దెనిమిది నెలల తర్వాత మెగా ఫోన్ పట్టుకున్నాడు. ఇంత గ్యాప్ లో చాలా సినిమాల్లో నటుడిగా కనిపించాడు తప్ప డైరెక్టర్ గా ఎలాంటి దూకుడు చూపించలేదు. మొన్నటి ఏడాది ఎమోషనల్ మూవీతో సూపర్ హిట్ కొట్టిన మరో సెన్సిటివ్ దర్శకుడు వేరే టయర్ 1 స్టార్ కోసం రెండేళ్లు ఎదురు చూసి తిరిగి తన డెబ్యూ హీరో దగ్గరికే చేరుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతం ఉండదు. అందుకే అనిల్ రావిపూడి టాలీవుడ్ లీగ్ లో చాలా స్పెషల్ గా నిలుస్తున్నాడు.

# మళ్ళీ మాట తప్పకు మల్లు దొరా

హరిహర వీరమల్లు ఇంకో విడుదల తేదీ వచ్చేసింది. గత వారం రోజులుగా ప్రచారంలో ఉన్న జూలై 24ని అధికారికంగా ఖరారు చేస్తూ కొత్త పోస్టర్ తో నిర్మాత ఈ శుభవార్తను అభిమానులతో పంచుకున్నారు. ఇప్పుడు అందరి మనసులో ఉన్నది ఒక్కటే. ఈసారి భూమి బద్దలైనా మాట తప్పకూడదు. ఇప్పటికే పలు వాయిదాలతో ఇంత పెద్ద ప్యాన్ ఇండియా మూవీ మీద బజ్ తగ్గిపోవడం బయ్యర్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. ట్రైలర్ తో ఈ లెక్కలన్నీ మారుస్తామని టీమ్ చెబుతున్న మాట మీదే అభిమానులు గంపెడాశలు పెట్టుకున్నారు. బిజినెస్ పరంగా నెంబర్ల మీద ఈ అంశమే ప్రభావం చూపించనుంది. ఇప్పటి నుంచి నెల రోజులకు పైగా టైం ఉంది కాబట్టి ప్రమోషన్ల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్యాన్ ఇండియా రిలీజ్ కనక ఇతర భాషల్లో పబ్లిసిటీ కీలకం కానుంది. తాను సహకరిస్తానంటూ పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారు కనక నిర్మాత ఏఎం రత్నం ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగపరుచుకోవాలి. ముఖ్యంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ ని గ్రాండ్ గా చేయడం ద్వారా జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించవచ్చు. డిప్యూటీ సిఎంగా పవన్ బిజీగా ఉన్నారు కాబట్టి ఆయన రాని, రాలేని ప్రోగ్రాంస్ ని జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవాల్సిన అవసరం చాలా ఉంది. బాబీ డియోల్, నిధి అగర్వాల్, సత్యరాజ్ తదితరులను యాక్టివ్ చేయాలి. కీరవాణి సంగీతం ఆడియో పరంగా పెద్దగా అద్భుతాలు చేయలేకపోయింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మాత్రం ఆర్ఆర్ఆర్ రేంజ్ లో ఉండాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. జూలై నెల నితిన్ తమ్ముడుతో ప్రారంభం కానుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in